VISALAANDHRA, VIJAYAWADA -4 Phone 376 • • • Regd No H 203

విశాలాంధ్ర

నంపుటి 14 సంచిక 351] విజయవాడ • 9-3-1965 మంగళవారం [6 పేజీలు 8 పై

701942

విశాలాంధ్ర
చందా వివరాలు

	పీటెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు 31 00	రు 34 00
ఆరు మాసాలు	15 50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2 65	2 90

వ్యవసాయ పద్దుపై చర్చకు మంత్రి సమాధానం

హైదరాబాద్ మార్చి 8

తన రాజీనామావల్ల రాష్ట్ర ఆహార పరిస్థితి మెరుగవుతు దని తనకు నమ్మకం కలిగితే తన పదవికి రాజీనామాయివ్వడానికి సిద్ధమేనని ఆహార మంత్రి శ్రీ జంగారెడ్డి నేడు శాసనసభలో వ్యవసాయ పద్దుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ అన్నాడు.

పేదలకు కేటాయింపైనభూములపై భూస్వామ్యవర్గాల ఆక్రమణ

రద్దుకావాలంటే న్యాయ నిబంధనలను సరళంచేయాలని శ్రీ పూల సుబ్బయ్యడిమాండ్

శాసనమండలి వాయిదా

తిరిగి మార్చి 27 న ప్రారంభం

హైదరాబాదు మార్చి 8

బడ్జెట్‌పై జరిగిన చర్చకు రాష్ట్ర ఆర్థిక మంత్రి డా చెన్నారెడ్డి సమాధానం చెప్పిన అనంతరం శాసనమండలిని వాయిదావేస్తూ సభాధ్యక్షులు నేడు ప్రకటించారు

శాసనమండలి తిరిగి మార్చి 27 న సమావేశమౌతుంది

రాష్ట్ర శాసనసభ సమ్మేళనం ఉద్దేశించి జూబ్లీ హాలులో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగిస్తారని సభాధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రకటించారు

ప్రధాని శ్రీమతి మార్చి 20 సాయంత్రం 4 గంటలకు హైదరాబాదుకు చేరుకుంటారు

జి.ఓ.ను అతిక్రమించిన సిద్ధిపేట బి. డి. ఓ. ప్రవర్తన

గంగారెడ్డి మార్చి 8

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమ్యూనిస్టుసభ్య ఉపసంఘాలకురాలు శ్రీమతి అడుప్ల కమలాదేవి శాసనసభ్యురాలు శ్రీమతి కె ఆనందాదేవి సిద్ధిపేట వందయతీ సమితి సభ్యురాలు శ్రీమతి జహీరున్నీసాబేగంగార్లు ఇటీవల తిరెన్యూ మంత్రి శ్రీ యస్ రామచంద్రారెడ్డిగారిని కలుసుకొన్నారు వందయతీ సమితుల ద్వారా వ్యక్తులకు అప్పులిచ్చే సందర్భంలో అప్పు మొత్తం 1600రూపాయలకు మించినప్పుడుమాత్రమే ఎస్.కె.ఎం.పి.కె. అనుమతిని ప్రభుత్వ జి వో వున్నప్పటికీ సిద్ధిపేట బి. డి. వో అంతకంటె తక్కువ మొత్తాల సందర్భంలో కూడా సర్టిఫికెట్ కోరుతున్నారని అందువల్ల సమితి ఆఫీసులో అప్పు దరఖాస్తులు అనేకం పేరుకుపోయాయని అందువలన ప్రభుత్వ జి వోను అమలు జరిపిందవలసిందిగా కోరారు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు

శాసనసభలో న్యాయశాఖ పద్దుపై చర్చ ప్రారంభం

(విశాలాంధ్ర విశేషం)

హైదరాబాద్ మార్చి 8

భూములు కేటాయింపు పొందిన నిరుపేదలూ హరిజనులూ వేలాదిమంది మన రాష్ట్రంలో వున్నారు అయితే యీ భూములన్ని పలుకుబడిగలిగిన వర్గాల ఆధీనంలో వున్నవి సరైన న్యాయ సహాయం లేకుండా పేదలు ఈభూములను స్వాధీనపరచుకోలేరు ఈతరగతి ప్రజలకు కోర్టువ్యవహారాల్లో ఉచితమైన న్యాయసహాయం లభించాలంటే అందుకు సంబంధించిన నిబంధనలను బాగా సరళంచేయాలని అది జరగనిదే పేద ప్రజలకు యెలాంటి ప్రయోజనమూ చేకూరబోదని కమ్యూనిస్టుసభ్యులు శ్రీ పూల సుబ్బయ్య నేడు శాసనసభలో న్యాయశాఖ పద్దుపైచర్చను ప్రారంభిస్తూ చెప్పారు

న్యాయశాఖామంత్రి శ్రీ సి. వి. నరసింహారావుగారు న్యాయశాఖ పద్దు క్రింద రు 1¾ కోట్లకూ జైళ్ళక్రింద రు 73 79 లక్షలకు రెండు డిమాండ్లను ప్రవేశపెట్టారు.

ప్రమాదాలకు గురై కోర్టులద్వారా నష్ట పరిహారం పొందదగిన సందర్భాలలో కూడా పేదలకు యిలాంటి ఉచితసహాయం లభించేలా నిబంధనను సవరించాలి అని శ్రీ సుబ్బయ్య కోరారు.

ప్రతి కాలాకాలోనూ తహసీల్దారు జిల్లా మున్సిఫ్ లేదా ఆ కోర్టులోని సీనియర్ న్యాయవాది ఒకరితోనూ మరి ఒక రిద్దరు అనధికారులతోనూ కలసి కమిటీలను నియమించాలి ఉచిత న్యాయ సహాయంకోసం వచ్చే దరఖాస్తులను ఆ కమిటీలు పరిశ్రమించాలి అని ఆయన సూచించారు

మన న్యాయ స్థానాల్లో తీర్పుల విషయంలో చాలా విలంబన జరుగుతూవుంది. న్యాయం చేకూర్చడంలో జాప్యమంటే న్యాయం నిరాకరించడమనే సిద్ధాంతే పాటించడం లేదు ఈ సంవత్సరం 6 వేల ఒరిజినల్ కేసులు 1862 మొదటి అప్పీళ్ళు 3 456 రెండో అప్పీళ్ళు 1 865 రిట్ దరఖాస్తులు వివిధ న్యాయస్థానాల్లో పేరుకొని వున్నవి, ఈ కేసులన్నింటినీ వెంటనే పరిష్కరించడానికిచర్యలు తీసుకోవాలి అని ఆయన కోరారు

జైళ్ళ స్థితిగతులు

రాష్ట్రంలోని జైళ్ళ పరిస్థితులను వివరించి సబ్‌జైళ్లలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించుతూ వుందని ఆయన చెప్పారు.

రాజమండ్రి సెంట్రల్ జైలులోనూ సబ్ జైళ్ళన్నింటి పరిస్థితి గురించి వివరమైన దర్యాప్తు జరిపేందుకు శాసనసభ్యులతో ఒక కమిటిని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు

క్రింది కోర్టుల్లో కోర్టుఫీజు స్టాంపుల దొంగ వ్యాపారం జరుగుతున్నది. వాటిని వ్యవహార అవసరాలకు పరిశీలన సరవరా చేయాలి కూపేకరణ వ్యవహార క్రమాన్ని సరళం చేయాలి బిల్లులను తయారు చేయడంలోనూ న్యాయశాస్త్ర సంబంధమైన సలహా లివ్వడం లోనూ న్యాయశాఖ పై పనులు జరుగుతున్నవి. అని ఆయన విమర్శించారు

వివిధ కోర్టుల్లో కేసుల విచారణ సందర్భంగా హేబియస్ కార్పస్‌లకు ప్రేక్షకులకు తగిన పొకర్యాలు కల్పించాలని శ్రీ నాగభూషణరావు (కాంగ్రెస్) కోరారు

డిస్ట్రిక్టుజడ్జి పదవులకు నేరుగా రిక్రూట్ చేసేపద్ధతి మంచిదిగాదని శ్రీ యస్ జగన్నాథ (స్వతంత్ర) చెప్పారు.

విజయవాడలో యల్ ఐ సి ఉద్యోగులు నిరాహారదీక్ష జరిపిన దృశ్యం

యల్.ఐ.సి. ఉద్యోగుల నిరశనదీక్ష జయప్రదం

దేశవ్యాపిత ఆందోళనను విరమిస్తూ ఉద్యోగుల సంఘాల సంయుక్త ప్రకటన

బొంబాయి మార్చి 8

తమ తొక్కోగ పరిస్థితులను మెరుగుపర్చాలనీ తమ కోర్కెలను తీర్చాలనీ, దేశవ్యాపితంగా 24 గంటలసేపు నిరాహార దీక్ష కొనసాగించిన జీవిత బీమా ఉద్యోగులసమ్మె జయప్రదంగా ముగిసింది. యల్ ఐ సి సంస్థ మొదటితరగతి ఆఫీసర్లు సంస్థ భారత జాతీయ జీవిత బీమా పీలు వర్కర్ల సంఘాలు రెండుభయుల విడుదల చేసిన సంయుక్త ప్రకటన పై విషయం తెలియచేయబడింది.

ఈ సమ్మె జయప్రదం కావాలనీ కోరుతూ యితర జీవిత బీమా సంస్థ సీనియర్ ఉద్యోగులు కొందరు తమ సహకారాన్ని పాటించి వారికి తెలియజేశారు ఈ నిరాహార దీక్ష యీరోజు మధ్యాహ్నం జయప్రదంగా ముగిసింది.

ఎక్కువజీతాలు యివ్వాలనీ, అద్దె ఎలవెన్సులు యివ్వాలనీ వీరు యీ నిరాహారదీక్ష బూనవలసి వచ్చింది. గతసంవత్సరంలో వారు కార్మికుల కాంట్రాక్టుపద్ధతిని రద్దుచేయాలన్న ప్రతిపాదనకు మేనేజిమెంటువారు ఒప్పుకోలేదు అందువల్ల మార్చి 9 నుండి సమ్మెకు నోటీసు యీ ఉద్యోగసంస్థలద్వారా యివ్వబడింది

నాలుగేళ్లలో దేశంలో మిగ్ విమానాలు

లోక్‌సభలో శ్రీ థామస్ సమాధానం

న్యూఢిల్లీ మార్చి 8

సోవియట్ సహాయంతో భారత దేశంలో ఏర్పరచబడుతున్న మిగ్‌విమాన కర్మాగారంలో నాలుగేళ్ళలో విమానాలు ఉత్పత్తి ప్రారంభమవుతుందని నేడు లోక్‌సభలో రక్షణ ఉత్పత్తిశాఖమంత్రి శ్రీ ఎ ఎం థామస్ చెప్పారు

మిగ్ ప్రాజెక్టు గురించి సత్యజిత్ చేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఉత్పత్తిలో మొదటి దశ వచ్చే సంవత్సరమే ప్రారంభమవుతుందన్నారు

మిగ్ ఫ్యాక్టరీలు మూడుచోట్ల—నాసిక్ కోరాపుట్టి హైదరాబాదులలో నెలకొల్పబడుతున్నాయి వాటిలో వుత్పత్తి నాలుగు దశలలో జరుగుతుంది.”

భారతదేశంలో వుత్పత్తి అయ్యే మిగ్ విమానం మిగ్ 21 కంటె భిన్నంగా వుంటుందన్నారు

మరొక ప్రశ్నకు రక్షణమంత్రి శ్రీ పై థానన్ సమాధానమిస్తూ సోవియట్ వాగ్దానం చేసిన 12 మిగ్ విమానాలూ భారతదేశానికి అందియ అన్నారు

ఈ ఏడాది మూడు స్క్వాడ్రన్లకు సరిపడే మిగ్‌విమానాలు అందుతాయని కొంటున్నామని శ్రీ థామస్ వేరొక ప్రశ్నకు సమాధానమిచ్చారు. విమానాల వుత్పత్తి కార్యక్రమం సాగుతుండగానే వైమానిక శక్తిని వృద్ధిచేసుకోవేటందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

భారతదేశంలో మిగ్ విమానాలు తయారయ్యేనాటికి అవి పాడయిపోయాయని చాలమంది ప్రశ్నలు వేశారు

ఇక్కడ తయారు చేసిన మిగ్-21 కి నవరణలు చేసిన ఏమానమేనని, ఈ లోపున ఏవన్నా మార్పులు చేయవలసి వుంటుం దనేది ఆలోచనలో లేక పోలేదనీ అయిన అన్నారు

రక్షణ పొకర్యాల దృష్ట్యా మిగ్ ఫ్యాక్టరీ లను మూడుచోట్ల నిర్మిస్తున్నామని శ్రీథామస్ అన్నారు.

నాసిక్ ఫ్యాక్టరీకి 18 కోట్లు అర్చులవుతుందనీ కోరాపుట్టి ఫ్యాక్టరీకి 35 కోట్లు అవుతుందనీ అన్నారు.

అంతక్రితం శ్రీ యస్ ఎమ్ బెనర్జీ ప్రశ్నకు సమాధానమిస్తూ మిగ్ ప్రాజెక్టుకు చెందిన సివిల్‌వర్క్స్ రక్షణ కార్యక్రమాలు సంతృప్తికరంగా సాగుతున్నాయని శ్రీ థామస్ చెప్పారు సోవియటు యూనియను నుండి యంత్రాలు దట్రాలు వనిముట్లు విడిభాగాలు తీసుకొన్నామని చెప్పారు.

భారత ఇంజనీర్లకూ సాంకేతిక నిపుణులకూ శిక్షణ నిచ్చే బందుకు సోవియటునుండి నిపుణులు రాగలరన్నారు.

రుణాల సేకరణలో జరుగుతున్న అన్యాయాలు

శాసనసభలో ప్రశ్నల పరంపర

హైదరాబాద్ మార్చి 8

ప్రభుత్వ రుణాలను సమకూర్చే చేయడంలో జరుగుతున్న అనేక దారుణపద్ధతులు నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెస్ సభ్యులుకూడా శాసన సభా దృష్టికితీసుకొని వచ్చారు ప్రభుత్వం ఈ దారుణ విధానాలను అరికట్టాలని డిమాండు చేశారు

ఈ సమస్యపై మంత్రిగారి మీద సభ్యులు ప్రశ్నల వర్షం కురిసిందని

1964 ఆగస్టు మాసంలో 11 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఋణాలుగా సేకరించిన్దాయా అయినప్పుడు అనుకున్నదానికన్నా మిన్నగా వసూలుచేయబడ్డుగాదా

ఈ ఋణాల సేకరణలో కమీషన్లను ప్రభుత్వం వసూలుచేసిందా అలా జరిగి వున్నట్లయితే ఆ విధంగా ఎత మొత్తం వసూలు చేయబడింది ఋణసత్రాలను వ్యాపారులుగాని వ్యక్తులుగాని కొన్నారా కొన్నచో ఎంత మొత్తానికి కొన్నారు

పై ప్రశ్నలను కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు కె రామచంద్రారెడ్డిగారలు వేశారు.

కమ్యూనిస్టు సభ్యుల ప్రశ్నలకు సమాధానం పెట్టుకూ ప్రభుత్వ రు 2 81 కోట్లకు అనుకున్నదానికంటే మిన్నగా వసూలు చేసిందని మంత్రి చెన్నారెడ్డి అన్నారు. ఈ సందర్భంలో కమీషన్లవంటివి ఏమీ వసూలుచేయబడలేదని ఆయన అన్నారు

ప్రాథమిక రిపాజిట్లుగా 33 లక్షల 79 వేల రూపాయలను రాష్ట్రవ్యాప్తంగా వసూలుచేయబడగిందని అర్థ కమంత్రి అన్నారు వ్యక్తులు వ్యాపారులుకూడా సత్రాలను ప్రభుత్వంవద్దనుండి కొన్నాయని మంత్రి చెప్పారు. ఈ పద్ధతిలో దాదాపు రు 9 26 కోట్లను ప్రభుత్వంవసూలు చేసిందని ఆయన చెప్పారు

శ్రీ విశ్వనాథ అనే కమీషనూ లేక ప్రాథమిక రిపాజిటూ కమీషన్‌కు ప్రాథమిక రిపాజిట్ అనే పద్ధతిని ఇచ్చినట్లు కన్పడుతున్నది.

పద్ధతివ్యతిరేక అదరణను పట్టబద్రం చేశామని మీరు అంగీకరించడం జరుగుతుందేమో మీరు చెప్పండి

మంత్రి: దాన్ని కమీషన్ అనటానికి వీలు లేదు ప్రజలవద్ద నుండి ధనాన్ని సేకరించే పద్ధతులను మెరుగుపర్చాలని మేము ఆలోచిస్తున్నాము ఈ విషయంలో సంబంధిత సమితులను కూడా సంగతులోనికి తీసుకొని వస్తాం.

శ్రీ రాజగోపాల్‌నాయుడు: ప్రజలు ఇచ్చిన ధనానికి వారికి రసీదులుఇవ్వడం జరగటం లేదు

మంత్రి: సక్రమమైన రసీదులు ఇవ్వాలనే మేము అధికారులకు ఆదేశాలిచ్చాం

శ్రీ వాసిలాల: ప్రజలవద్దనుండి 2½ శాతం వడ్డీని బలవంతంగా వ్యాపారులకు వడ్డీ వ్యాపారులకు అధికారులు కట్టిస్తున్నారు డబ్బు వసూలు చేసినట్లు ఎర్రదాటు చేస్తున్నారు. తనిఖీలు చేయుట పద్ధతివ్యతిరేక పద్ధతులను ప్రోత్సహించటం కాదా ప్రజలవద్దకు డీ రుణాల సేకరణ పేరుతో బలవంతం చేయటం కాదా?

మంత్రి: నేను ఈ సభ్యుడు చెప్పినదానితో ఏకీభవించలేను

శ్రీ విశ్వేశ్వరరావు: రు 2½ కోట్లు ఎక్కువగా వసూలు చేయబడినట్లుమంత్రి చెప్తున్నారు వాస్తవం ఏమిటంటే రు 33 లక్షల కమీషన్ మాత్రమే వసూలు చేయబడింది

మంత్రి: అది వాస్తవం కాదు

శ్రీ భోతుల సున్నయ్య: జిల్లా కలెక్టరు ఆయా శాఖలకు రుణాలను సేకరించాలని ఆదేశించడం ఆయాశాఖల అధికారులు పోయి గ్రామాలలో రు 5 రు10 – రు 50 లకు కమీషన్ రుణాలు గా సేకరించిన ఘటనలను చెక్కుంటిని చూపుగలను ప్రభుత్వం విచారణ జరపటానికి సిద్ధపడితే ఈ విషయ లో రసీదులు ఇవ్వబడలేదని నేనుచుబూపు చేయగలను

మంత్రి: పరిస్థితిని మెరుగు పర్చేందుకు ప్రయత్నించ గలనని మాత్రమే ప్రస్తుతానికి చెప్పగలను

శ్రీ శ్రీకృష్ణ: అది అసంబద్ధం కాదు ఆ సంఘ యజమానులకు వడ్డీ వ్యాపారులకు లాభాలు

(మిగతా 5 వ పేజీలో)

దురాక్రమణను విస్తరించే చర్య

వియత్నామ్‌కు అమెరికా సేనలరవాణాపైచైనా విమర్శ

పారిస్ మార్చి 8

"కాన్సన్ ప్రభుత్వం వియత్నాం యుద్ధాన్ని దక్షిణాది విస్తరిం చ తలపెట్టింది. ఆ పథకంలో ఇది మరోమెట్టు అని దక్షిణ వియత్నాం కు అమెరికానే అదనపు నావికా సైనిక దళాల తరలింపు గురి చి జవవైనా వార్తానంస్థ నిన్న వ్యాఖ్యానించింది.

తమ సైనికులు యింతవరకు అత్యుత్సహవహారాదులుగా మాత్రమే వున్నారంటూ వారు చేస్తూవచ్చిన బుకాయింపుబట్టబయలైంది. అమెరికా ప్రత్యేక యుద్ధ విధానాల దివాలాకీడి విదర్శన తమ సైనికుల్యాల దృశ్యా విధి లేక వారి రూపంలో బాహాటంగానే రంగంలోకి వస్తున్నారు. 30 వేలు సైన్యాన్ని దించినా వారికి వియత్నాం రంగంలో జయం కన్పడుతుంది అని యీ ప్రకటనలో చెప్పబడింది

ఓటుహక్కు అడిగిన నీగ్రోల తలలు పగులగొట్టిన అమెరికా పోలీసులు

అలబామా రాష్ట్రంలోని దారుణ ఉదంతం

సెల్మా (అలబామా) మార్చి 8

జాతి వివక్షను నిర్మూలించాలని నీగ్రోలకు వోటర్లుగా చేరే హక్కును ఇవ్వాలని సెల్మానుంచి 50 మైళ్ళ దూరంలోగల మాంటిగోమరికి యాత్రను సాగిస్తున్న నీగ్రో ప్రదర్శకులపై అలబామా సైనికులు పోలీసులు నేడు లాఠీలు, బాష్పవాయువు ప్రయోగించినందువల్ల సుమారు 40 మంది ప్రదర్శకుల తలలు పగిలాయి వారిని వెంటనే ఆసుపత్రిలో చేర్చించారు

జాతి వివక్షకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఈ యాత్ర ను అలబామా గవర్నరు జార్జివాలెస్ నిషేధించారు ఆయన ఉత్తర్వుల నమరించి రాష్ట్ర రాజధానికి 80 కిలోమీటర్ల దూరంలో గల సెల్మారహదారి వంతెనవద్ద మాంట్ గోమరికి వచ్చే నీగ్రో ప్రదర్శకుల ఊరేగింపును నిరోధించేందుకు సైనికులు పోలీసులు కాపలావుండి నీగ్రో ప్రదర్శకులపై దాడిచేశారు

నాలుగువందలుఐదువందలమధ్యగల నీగ్రో ప్రదర్శకులు సెల్మా దర్శినుండిపాటలు పాడుకొంటూయాత్రగా బయలుదేరి సల్మారహదారి వంతెనవద్దకు వచ్చిన వెంటనే సైనికదాధికారి మేజర్ జాన్ ప్రదర్శకులు ముందుకు పొగేందుకు అనుమతిలేదని తిరిగి వెనుతిరిగి వచ్చికి వెళ్ళవలసిందని అజ్ఞాపించారు కాని నీగ్రో ప్రదర్శకులు యాత్ర ను ముందుకు కొనసాగించారు సైనికులు పోలీసులు వారిని లాఠీలతోబాది బాష్పవాయువు ప్రయోగించి చెదరకొట్టారు.

నిన్న సెల్మానుండి 50 మైళ్ళ దూరంలో గల రాష్ట్రరాజధాని మాంటగోమరికి యాత్ర బయలుదేరిన నీగ్రో ప్రదర్శకులపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి వారిని చెదరగొట్టారు.

ఈ ప్రదర్శకులు జాతి వివక్షకు వ్యతిరేకంగా ప్రారంభించిన అందోళన సందర్భంలో ఈ యాత్రను నడిపించారు

నీగ్రోలకు వోటర్లుగా చేరేహక్కు విషయమై ప్రజల దృష్టిని కేంద్రీకరించేందుకుగాను మాంటుగోమరీ వరకు యాత్ర నడిపించాలని నీగ్రో ప్రజానాయకులు నోబెల్ బహుమతి గ్రహీత మార్టిన్ లూథర్ కింగ్ పిలుపిచ్చారు ఆయన ఇప్పుడు తన స్వతంత్రరాష్ట్రమైన జార్జియానాలోని అట్లాంటాలో వున్నారు

సెల్మానుండిబయలుదేరిన యాత్ర లో పాలొన్న నీగ్రో ప్రదర్శకులపై పోలీసులు మొదట లాఠీలు ప్రయోగించారు తర్వాత బాష్పవాయువు ప్రయోగించి వారిని చెదరగొట్టారు

ఈ యాత్రలో అనేక వందలమంది నీగ్రో ప్రజలు పాలొన్నారు వీరు సెల్మా దర్శినుండి జట్లు జట్లుగా బయల్దేరారు ఒక్కొక్క జట్టులో 25 మంది వున్నారు. వీరు పాటలు పాడుకొంటూ దర్శినుండి బయలుదేరారు

పాదయాత్ర యాత్రలనునిషేధిస్తూ పోలీసు అధికారులు నిషేధాజ్ఞలను జారీచేశారు

మొన్న గవర్నరు వాలెస్ ఒక ప్రకటన చేస్తూ ఈ నీగ్రోలయాత్రను సహించేదిలేదని అన్నారు.

మార్టిన్ లూథర్ కింగ్ ముఖ్య అనుచరులలో ఒకరైన హోసీయా విలియమ్స్ ఈ యాత్రను నడిపి దారు.

కంట్రోల్ కమిషన్‌కు ఉ. వియత్నాం నిరసన

అమెరికా తన నావికా పైనికులను రంగంలోకి తెస్తున్నందుకు

హాంకాంగ్ మార్చి 8

దక్షిణ వియత్నాంలోనికి అమెరికా నౌకా బలగాలను పంపడం తమదేశ సార్వభౌమ్యాధికారానికి విఘాతం కల్గించే చర్య అంటూ ఉత్తర వియత్నాం ప్రజా విముక్తి సైన్యాల ప్రధాన అధికారి కల్నల్ హవాన్‌లూ నిన్న అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు ఒక లేఖ రాశారు

ఇది వియత్నాం సార్వభౌమాధికారాలపై అతి తీవ్రమైనదాడి; సహించరాని కవ్వింపు చర్య ఇది ఈ ప్రాంత శ్రేయస్సుకు తీవ్రమైన ప్రమాదాన్ని కల్పించింది. అని ఆయన యీ లేఖలో వివరించారు.

దక్షిణ వియత్నాం ప్రధాని ప్రకటన

సైగాన్ మార్చి 8

17 వ అక్షాంశరేఖ ప్రాంతంలో గత కొద్ది

(మిగతా 2 వ పేజీలో)

చట్టబద్ధ పాలన ఏర్పాటుకు విఘాతం

కేరళలో పోటిపార్టీవారి డిటెన్షన్‌పై శ్రీభూపేశ్‌గుప్తా విమర్శ

న్యూఢిల్లీ మార్చి 8

మధ్యంతర ఎన్నికలో రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన 21 మంది పోటీ కమ్యూనిస్టుపార్టీ డిటెన్యూలను జైళ్ళనుండి విడుదలచేయక పోవడం ఆ రాష్ట్రంలో చట్టబద్ధ పరిపాలన పునరుద్ధరణను అటంక పరచడమేనని కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్ గుప్తా నేడు రాజ్యసభలో చెప్పారు

ఒరిస్సా వ్యవహారాలపై కమీషన్ నియామకం

శాసనసభ్యుల డిమాండ్

భువనేశ్వర్ మార్చి 8

ఒరిస్సా మాజీముఖ్యమంత్రి మీద యితర మంత్రులమీద ఆరోపించిన అవినీతి తర్యల విచారణకు ఒక విచారణ కమిషన్‌ను వెయ్యవలసిందిగా కోరుతూ యీనెల 20 వ తేదీన కోర్కెల దినంగా పరగణించాలని ఒరిస్సారాష్ట్ర ప్రజలకు ఒక పిలుపును ఇస్తూ రాష్ట్ర శాసనసభా ప్రతిపక్ష ఉపనాయకుడు ఆర్ ఎన్ సింగ్ పి యస్ పి నాయకుడు పి కె రావ్ శాసనసభలో స్వతంత్ర సభ్యుడు నిత్యానంద మహాపాత్ర ఒక సంయుక్త ప్రకటనలో తెలియచేశారు వారు తమ ప్రకటనలో ఒరిస్సా మంత్రుల అవినీతి ఆరోపణలను విచారించ సమర్థించబడినప్పటికి ఐ ఐ రిపోర్టు వరిగాచేదని హామీనివారాలు యివ్వలేదని అందుచేత ఆ విషయాల మీద విచారణసంఘాన్ని వేయవలసిన అవసరంవుందనీ తెలియచేశారు

ఈ విచారణసంఘ నియామకానికి ప్రధాన మంత్రి ఒప్పుకొనకపోవడం విచారించవలసిన విషయమనిగూడా ఆ ప్రకటనలో తెలియచేశారు.

పి సి ఐ రిపోర్టు ఆర్థరహితమైనదిగా వున్నదని నేరాలను కప్పిపుచ్చేదిగా వున్నదని అందువల్ల ఈ విషయం మీద విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆ సంయుక్త ప్రకటనలో తెలియచేయబడింది.

ఆఫ్రేషియా సభలో రష్యాకు స్థానం

ఆఫ్రికా దేశాల సుముఖత

న్యూఢిల్లీ మార్చి 8

జూన్‌లో అల్జీర్స్‌లో జరుగనున్న ఆసియా ఆఫ్రికా దేశాల మహాసభకు సోవియట్ యూనియనుకూడా ఆహ్వానించాలనే భారత ప్రభుత్వ ప్రతిపాదనకు పెక్కు ఆఫ్రికా దేశాలు సుముఖంగా వున్నట్లు తాను ఇటీవల అదేశాంలో పర్యటించినప్పుడు కనుగొన్నానని విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోక్‌సభలో యస్ వి సింగ్ ప్రశ్నకు సమాధానం చెబుతూ అన్నారు

ఈ ప్రతిపాదనను గురించి తాను కన్పుకొన్న ఆఫ్రికా నాయకులతో చర్చించానని శ్రీ దినేష్‌సింగ్ తెల్పారు చర్చల వివరాలను వ్యక్తంగా చెప్పనప్పటికీ భారత ప్రభుత్వ ప్రతిపాదనపట్ల ఆఫ్రికా నాయకులు సుముఖంగానే వున్నట్లు ఆయన చెప్పారు

అంతకుముందు శ్రీమతి సావిత్రి దిగమ్ ప్రశ్నకు సమాధానం చెబుతూ గత ఏప్రిల్‌లో ఆకాత్రా సన్నాహక సమావేశం జరిగినపుడు సమావేశంలో భారతప్రభుత్వ ప్రతిపాదనను ఆలోచించడం జరిగిందనీ అయితే ఒక నిర్ణయానికిరావటం సాధ్యపడలేదని శ్రీ దినేష్‌సింగ్ తెల్పారు

మహాసభలో రష్యాకు స్థానంకల్పించాలనే విషయంలో ఏమేరకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది? అని శ్రీ హెచ్ వి మాదుర్ అడిగారు న్యాయమైన తమ కోర్కెను మహాసభ నిరాకరించిన పక్షంలో సభకు దూరంగా వుండటానికి భారతప్రభుత్వం సిద్ధంగా వున్నదా? అని ఆయన ప్రశ్నించారు.

ప్రధానిశాస్త్రి జోక్యం కలించుకొని ఈ విధంగా అన్నారు మనం ఈ విషయంలో ఇంకా ఆ నిర్ణయం తీసుకోలేదు ఈ విషయంపై ఇతర దేశాల అభిప్రాయాల కోసం మనం ఎదురుచూడవలసివుంది.

జిల్లా గెజిటీర్ల ప్రచురణ

ఇంతవరకు సుమారు 8 లక్షల వ్యయం

హైదరాబాద్ జనవరి 8

"జిల్లా గెజిటీర్ల" ప్రచురణకు 1964 మార్చి మాసాంతానికి ప్రభుత్వం 7 89 190 రూపాయలువ్యయం చేసిందని రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి గత వారం శాసనమండలిలో చెప్పారు

1958 జూలైనుండి వాటిప్రచురణ ప్రారంభమైంది. 1960 లో ఒక సంపాదకుణ్ణి సబ్‌ఎడిటర్లనూ యితర ఉద్యోగులనూ నియమించడం జరిగింది. పాలిగా ఐదు కోటి 1 50 556 రూపాయల వ్యయం అవుతున్నది అని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ వద్ద కృష్ణానది మంజెన కూలిపోయినందువల్ల జరిగిన నష్టం రు 20 లక్షలని అందనా వేయబడి దని పబ్లిక్ మంత్రి శ్రీ ఎ. సి మన్నారెడ్డి శాసన మండలిలో చెప్పారు ఈ మంజెను 957 లో నిర్మించారు. ఈ ప్రమాద కారణాల గురించి దర్యాప్తు జరపబడింది అని ఆయన అన్నారు.



నిరాహారదీక్ష జరిపిన బాపట్లశాఖ ఎల్ ఐ సి ఉద్యోగులు

విశాలాంధ్ర

దొంగ వ్యాపారులకు మద్దతు

ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ మిగులు రాష్ట్రమని అంచనా ఈ మిగులు రాష్ట్రంలో సైతం ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరగటం రాజధాని నగరంలో మార్చి నెలనాటికే కొరత పరిస్థితులు ఏర్పడటం ఆంధ్ర ప్రభుత్వ అసమర్థతకు ప్రబల తార్కాణం దొంగ వ్యాపారులకు ప్రభుత్వం ఇస్తున్న మద్దతుకు నిదర్శనం

కనుకనే ప్రదేశ్ శాసనసభలో బడ్జెట్‌పై సాధారణ చర్చలోనూ వ్యవసాయ ఆహార వడ్డుపై జరిగిన చర్చలోనూ ప్రసంగించిన సభ్యులందరూ కాంగ్రెసు వాదులతో సహా ప్రభుత్వ విధానాలనుతీవ్రంగా విమర్శించారు

ఆహార మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్ కాంగ్రెసు సభ్యుని నోటినుండే వెలువడ్డది

హైద్రాబాద్ నగరానికి రోజుకు 3500 బస్తాల ధాన్యం కావాలని అంచనా పదివేల బస్తాలవరకూ తమవద్ద స్టాకువున్నది కనుక సరఫరా లేదని మంత్రి బలరామరెడ్డి శాసనసభలో అన్నారు ప్రతిరోజూ సరుకు హైద్రాబాద్‌కు లారీలలో రవాణా అవుతూనే ఉన్నదంటూ ఆయన ధైర్యం చెప్పారు

కాని మంత్రుల ప్రకటనలకు ముఖ్యంగా ఆహారమంత్రి బలరామరెడ్డి మాటలకు ప్రజలు విలువ ఇచ్చే రోజులు గతించాయి

హైద్రాబాద్ నగరంలో చౌకదిపోలలో బియ్యం దొరకటంలేదు శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ ఆనందస్వయంగా ఈ విషయాన్ని సభా వేదికపైనుండే వెలిబుచ్చారు పదిరోజులుగా రోజూ చౌకదిపోలకు మనిషిని పంపుతున్నా బియ్యంగాని పంచదారగాని తనకు లభించడం లేదని ఆయన అన్నారు

శాసనమండలి ఉపాధ్యక్షుని పరిస్థితే ఇలాఉంటే ఇక సామాన్యుల పరిస్థితి చెప్పనమెందుకు

హైద్రాబాదులో బియ్యం సంపిణీ బాధ్యతను గుత్త వ్యాపారుల నిండి కేటుకు ప్రభుత్వం దఖలు పరిచింది క్వింటాల్‌కు 5 రుపాయల లాభాన్ని మంజూరు చేసింది ఈ సిండికేటువారు నగరంలో 600 దుకాణాలకు మాత్రం బియ్యం సరఫరాచేస్తున్నారు

ఈ సప్లయిలు కూడా సక్రమంగా లేవు దుకాణాలలో సరుకులేదు సరుకు మా వద్ద లేదని సిండికేటువారు ఉండి కూడా విడుదల చేయటం లేదని అధికారులు వాదించుకుంటున్నారేకాని వారిగోదాములను సోదా చేసి సరుకున్నదో లేదో కనుక్కొనే నాథుడులేడు క్వింటాలుకు 50 పైసలలాభంతో కాస్తుబియ్యం అమ్ముతామని నగరంలోని 2400 చిల్లర దుకాణదారులు ప్రభుత్వానికి తెలియజేశారు కాని వారిని కాదని ప్రభుత్వం గుత్తవ్యాపారుల నిండి కేటుకు ఎంపిక్కి బాధ్యత దఖలు పరిచింది

చిలర దుకాణదారులు ప్రభుత్వానికిసమ్మతస్తులుకానిపించలేదు గుత్త వర్గాలు మిత్రులైనారు ఈ మిత్రులు ప్రభుత్వం ఇచ్చిన వత్తాసును ఆధారంగా చేసుకొని అధికారుల ఉత్తరువులను బాహాటంగా ఉల్లంఘిస్తున్నారు లారీలద్వారా జరుగుతున్న దొంగ రవాణాను నిషేధించటానికి హైద్రాబాద్ జిల్లా కలెక్టరు కొద్దిపాటి చర్యలు తీసుకోగానే సిండికేటు వర్తకులు సరుకు లేదంటూ సప్లయి నిగించివేశారు

రాజధానినగరంలో ప్రజలప్రాణాలతో ఈ విధంగా చెలగాటమాడుతున్న సిండికేటు వర్తకులను ఒక్కమాట అనకుండా ఆహారమంత్రి జిల్లాకలెక్టర్‌చర్యే ఆహార కొరతకు కారణమైనట్లు శాసనసభలో ప్రకటించారు

ఉత్తర్వులను అమలు జరిపే అధికారులను మందలించటం దొంగ వ్యాపారులను గుత్తవర్గాలను బలపరచటం తమ విధానంగా ప్రభుత్వం స్వీకరిస్తే ఇక ఆహారకొరత ఎందుకు ఏర్పడదు? దొంగ వ్యాపారం ఇతోధికంగా ఎందుకు వృద్ధికాదు?

ఒక్క హైద్రాబాద్ నగరంలోనే కాదు రాష్ట్రంలో పెక్కుచోట్ల పరిస్థితి ఇలానే ఉంది

పశ్చిమ గోదావరి జిల్లా కొడేపల్లిగూడెంలో రాళ్ళను బెడ్డలను ఒక పథకం ప్రకారం బియ్యంలో కలిపే మిలుకు అయిదారున్నాయని కమ్యూనిస్టు కానసనసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ సభాపీఠికపైనే వెల్లడించారు ఆ విషయాన్ని విచారిస్తామనే మాటకూడ మంత్రినోటివెంబడి వెలువడలేదు

కిలో అక్కుపట్టు కంబోలు ధర 63 పైసలు కాగా 73 పైసలకుగాని అమ్మతపురంలో సుకు లభించటంలేదు జిల్లాకు కేటాయించినధాన్యం మైనూరు రాష్ట్రానికి రవాణా అవుతున్నది

ప్రభుత్వాని కిదంతావట్టలేదు చౌకదిపోలు మూసివేయండి అని ఉత్తర్వు ఇచ్చింది పొరుగురాష్ట్రాలలో ధరలు ఎక్కువగా ఉన్నాయి గనుక సరుకు దొంగతనంగా రవాణా అవుతున్నదని చేయగలిగిం దేమీ లేదన్నట్లు మంత్రి సమాధాన మిస్తున్నారు దొంగ రవాణానునిషేధించే యోచనే ఆయన మాటల్లో కనపడటం లేదు

చక్కెర సప్లయి పరిస్థితి ఇంతకంటె అధ్వాన్నంగా వుంది సరుకును ఆయా జిల్లాలకు కేటాయించటంలో ప్రభుత్వానికి ఒక క్రమబద్ధమైన ఆలోచన లేదు

తెలంగాణా ప్రాంతంనుండి ఆంధ్రకు ఆంధ్రప్రాంతంనుండి తెలంగాణాకు చక్కెర సప్లయిని కేటాయించటం ఎందుకు? ఏ ప్రాంతంలో తయారయ్యేసరుకు ఆ ప్రాంత ప్రజలకు కేటాయించి మిగిలినదానినే ఇతరప్రాంతాలకు పంపవచ్చుగదా?

బియ్యం, పంచదార వంటి అత్యవసరవస్తువులకు ఈ సంవత్సరం మార్చినెలలోనే కటకట ఏర్పడుతున్నది గత సంవత్సరం ఆగస్టు సెప్టెంబరు నెలల్లో ఆహారమంత్రి ప్రతివారం విజయవాడవచ్చి హైదాబాద్‌కు సరుకు రవాణా చేయవలసిందిగా ఎల్లరను అభ్యర్థించి లాబీచీపడి ఆ గడ్డుకాలం కాస్తా గడిపారు ఈ దాంద్రాయణం ఈ సంవత్సరం మార్చినెలలోనే ప్రారంభమైంది

కేంద్రంలోనూ పరిస్థితి ఇలాగే ఉంది

అమెరికా దిగుమతులతో ఇప్పుడే హడావిడి ప్రారంభమైంది గోధుమ బియ్యం సరుకులను మోసుకొని భారతదేశం బయలు దేరటానికి 60 అమెరికా నౌకలు సిద్ధంగా ఉన్నాయంటూ భారత దేశంలో అమెరికా రాయబారి బౌల్స్ ఇటీవలనే వెల్లడించారు

పరిస్థితి ఇంతి కటకటగా ఉండగా ఈ ఏడు ఆహార పరిస్థితి బాగుపడవచ్చునంటూ కేంద్రరాష్ట్ర మంత్రులు మోసపు ప్రకటనలు చేస్తున్నారు

ఆహార పరిస్థితిపై ప్రభుత్వానికి ఏమాత్రం అదుపులేదు పరిస్థితి అంతా గుత్తవర్గాల అదుపులోఉంది వారికి ప్రభుత్వం లొంగుబాటు చూపుతున్నది మద్దతిస్తున్నది ప్రకటనలతో ప్రజలను మోసపుచ్చ జూస్తున్నది

ఈ మోసపు ప్రకటనలను ప్రజలు విశ్వసించే కాలం గతించింది గుత్త వర్గాలకు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రదేశ్ శాసనసభలో పెక్కుమంది కాంగ్రెసు శాసనసభ్యులు సైతం వెలిబుచ్చిన భావాలే అందుకు తార్కాణం

లావోస్‌లో అమెరికా కుట్ర

పాథెట్ లావోచే శ్వేతపత్రం జారీ

వియంతియానె మార్చి 8

'లావోస్‌లో శాంతి భంగపరచటానికి అమెరికా విద్రోహం పై పాథెట్ లావో ప్రకటించిన శ్వేతపత్రాన్ని అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్‌కు పంపారు

ఈ శ్వేతపత్రం కాపీని సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీగ్రోమికోకు కూడా పంపారు

1962 జెనీవా ఒప్పందాల అనంతరం లావోస్ సంక్షోభాన్ని గురించి ఈ శ్వేతపత్రం వివరిస్తుంది. అమెరికా సామ్రాజ్యవాదుల యుద్ధవిరమణ ఉల్లంఘనలను ఈ పత్రం ఖండిస్తూ ఈఉల్లంఘనలు 1962 జూన్‌లోనూ 1964 డిశంబరులోనూ ఒకేరాత్రి అటు థాయ్‌లాండ్‌నుండి ఇటు దక్షిణ వియత్నాం నుండి సాగిందారని పేర్కొన్నది. లావోస్ భూభాగంలోకి పంపబడిన అమెరికా థాయ్‌లాండ్ సైనికులు ప్రకటనలను ఈ శ్వేతపత్రంలో ఉటంకించారు.

సామాన్య ప్రజలపై పన్నుల భారాన్ని మోపే కొత్త బడ్జెట్

శాసనసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ శ్రీకృష్ణ తీవ్ర విమర్శ

హైద్రాబాదు మార్చి 7

బడ్జెట్‌పై జరిగిన సాధారణచర్చ ముగిస్తూ ఎన్నికలు దగ్గిరపడుతున్న కారణంగా కాంగ్రెసు ప్రభుత్వం పన్నులు వేయనట్లు పైకి కన్పిస్తూ వాస్తవానికి సామాన్యప్రజలపై భారాన్ని మోపుతున్నదని శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ వేముపల్లి శ్రీకృష్ణ తీవ్రంగా విమర్శించారు.

(శ్రీ కృష్ణ ప్రసంగాన్ని 6 వ పేజీవ స్తువ్రగా ఇస్తాం నేడు వివరంగాఇస్తున్నాం)

వినోదపు పన్నువిధి పువల్ల అస్కుకువన్నుపై నక్‌ధార్జిని వేయటంవల్ల చెరుకు ఉత్పత్తిచేసే ప్రాంతాలలో భూమిపై శిస్తును పెంచటం వల్ల సామాన్యప్రజలపై పన్నుల భారం పెరుగుతుందని శ్రీ శ్రీకృష్ణ తన ప్రసంగంలో స్పష్టం చేశారు

పన్నుల విధానాన్ని పరిశీలించేటప్పుడు పన్నుల భారం చివరికి ఎవరిమీద మోపబడుతున్నదీ? సామాన్య ప్రజలమీదా? లేక సంపన్నులమీదా? అనేది ఆలోచించాలని ఆయన అన్నారు

రు 305 కోట్లనుండి 345 కోట్ల రూపాయలకు ప్రణాళికావ్యయం పెరగటం వాస్తవికమైన వంతోషదాయకమైన విషయం కాదని ఆయన అన్నారు.

పొగాకు పరిశ్రమలో సంక్షోభం

ఆయన ఇంకా ఇలా అన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 1964 లోస్థిరంగా వున్నదని రాష్ట్ర ఆర్థిక మంత్రి సెలవిస్తున్నారు ఈ 'స్థిరత్వం' ఏ రకానికి చెందింది? రాష్ట్రంలోని పొగాకు పరిశ్రమ యావత్తూ సంక్షోభ లో చిక్కుకొని వుంటే, దాదాపు లక్ష బేళ్ళ పొగాకు కానీ నాడు లేక గోడౌన్‌లలో నిల్వచేయబడి వుంటే ఈసంక్షోభ పరిస్థితులను అనరాగా తీసుకొని గోర్డెన్ బ్రదర్స్ కంపెనీవంటి మార్వాడీ సంస్థ తడితడుబు రైతు వద్ద నుండి అతి చౌకధరలకు పొగాకును కొనుగోలు చేస్తుంటే కాంగ్రెసు మంత్రి వర్గంగాని ఆర్థిక శాఖామాత్యులుగాని ఏ మాత్రమైనా కదిలారా? అందోళన చెందారా? పొగాకు రైతుల సమస్యను పరిశీలించి పరిష్కరించటం ఎట్లా అనుకి ప్రదర్శించారా?

ఆంధ్రప్రదేశ్‌లోపొగాకుపరిశ్రమ దేశానికి 20 కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదించి ఎత్తుస్తుంది ఆ పరిశ్రమద్వారా కేంద్రానికి సమ్మలమనుకో 55 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నది అయినా ప్రభుత్వ వాణిజ్యసంస్థ నేరనేరని వార్తా నాలను మాత్రం చేస్తూ విత్తులను కొనుగోలు చేయకుండా పొగాకు రైతులను మోసం చేసింది ఈ కారణంగా పెద్ద పెద్ద వ్యాపారులు పొగాకు రైతులను దోపిడీచేసే అవకాశ మేర్పరిచింది ఆ విధంగా లక్షలాది ధనాన్ని మార్వాడీ వ్యాపార సంస్థలు సంపాదించాయి పొగాకు సుండి చే రైతులు సెరుకు 100 రూపాయిలకు రుణాలు వడ్డీ చెల్లించి అప్పును సంపాదించవలసివస్తున్నది రైతులు తమ భార్యా పిల్లలమీద నగలను తాకట్టు పెట్టవలసిన దురవస్థలోనాకున్నారు ఈ సమస్యలకు పరిశీలించే దుకు ఆయా ప్రాంతాలలో కనీసం ఆర్థిక శాఖా మంత్రులు పర్యటించారా?

శ్రీ చెన్నారెడ్డి: ప్రజలను కలుసుకునేదుకు మంత్రులు పర్యటనలు చేస్తే ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మన విమర్శకులే అంటారు

శ్రీ కృష్ణ: అవునుస్వామీ: ప్రజల సమస్యలను పరిశీలించేదుకు మీరు పర్యటన చేయటం లేదు ఇతరత్రా మరికొన్నింటికోసం మీరు పర్యటనలు కానిస్తున్నారు

ప్రజలదుర్భర పరిస్థితులను సానుభూతితో పరిశీలించాలనే ఆలోచనే మీకులేదు కార్యదర్శులు బడ్జెట్‌ను తయారుచేస్తే దానికి దూరేలాగు దిద్దటం, కవిత్వధోరణిలో దానిని ప్రచేపెట్టటం మాత్రం మీదుచేస్తారు.

ప్రజావ్యతిరేక విధానాలు

మీ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజానీకంలో చెలరేగుతున్న అసంతృప్తిని అసహ్యాన్ని దూరటానికి మీరు విరాకరిస్తున్నారు ప్రజానీకమేకాదు మీ కాంగ్రెసు పార్టీ సభ్యులు కూడా మీ బడ్జెట్ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నారు అసహ్యాన్ని ప్రదర్శిస్తున్నారు

రాష్ట్రంలో ఆహార పరిస్థితి విషమించటానికి కారకులైన రాష్ట్ర ఆహారమంత్రి రాజీనామా చేయాలని మీ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామమల్లు నిన్న సభలో డిమాండు చేశారు

ప్రభుత్వ యంత్రాంగంలో పెరుగుతున్న అవినీతిని చెరుకు ప్రాంతాల రైతులపై అధిక పన్నులను విధించే మీ బడ్జెట్ ప్రతిపాదనలను విరసిస్తూ శ్రీయుతులు అంజయ్య గున్నయ్య గంగారెడ్డి మూర్తిరాజు కాకాని వెంకటరత్నం వంటి మీ కాంగ్రెస్ సభ్యులే ప్రసంగాలు చేశారు ప్రణాళికలు అమలు పర్చేందుకు వనరులను పెంచేందుకు మీకు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలవల్ల ప్రణాళికా బద్ధమైన జాతీయ ఆర్థిక విధానాన్ని వ్యతిరేకించేందుకు స్వతంత్ర పార్టీ వంటి అభివృద్ధి నిరోధక పార్టీలకు శ్రీ గౌతులచ్చన్న వంటివారికి అవకాశమిస్తున్నాయి

హింసా దౌర్జన్యాల ద్వారా గాక ప్రజాస్వామిక పద్ధతుల్లో ప్రణాళికను అమలు పరచుస్తున్నామని మీరు చెప్పుకుంటున్నారు వాస్తవానికి మీరు చేస్తున్నదేమిటి ఆకరణాలో సంపన్నుల సంపదలను అధికంచేస్తూ పేదలను నిరుపేదలుగా తయారు చేస్తున్నారు.

ఆహారధాన్యాల దిగుమతి

1949 సంవత్సరం 28 సంవత్సరాల 1951 లోనూ నెహ్రూ ప్రసంగిస్తూ ఆహార దిగుమతులను నిలిపివేస్తామని వాగ్దానం చేశారు 64 సంవత్సరంలో బరోడాలో ప్రసంగిస్తూ ఆహార దిగుమతులు ఇకా కొనసాగటం దురదృష్టకరమైన ఎవమనుని రాష్ట్రపతి రాధాకృష్ణ అన్నారు ఈ వాగ్దానాలకు ప్రసంగాలకు ఎట్టిన గతేమిటి?

ఆంధ్రదేశంలో అధికోత్పత్తి అన్ని పనరులూ వున్నాయి కావలసినంత నీరు భూమి అనుకవజ్ఞానైన రైతులు ఉన్నారు ఇతర రాష్ట్రాలలో కూడా ఇదే పరిస్థితి వుంది. అయినా ఇప్పటికి 1.82 కోట్ల రూపాయల ఆహారధాన్యాలను దిగుమతి చేసుకున్నాం ఇందుకు కాంగ్రెస్ పాలకులు తమను తాము నిందించుకోవలసిందేగాని ఇతరులను నిందించటానికి అవకాశమే లేదు

అధిక ధరలకు కారకులెవరు?

అధికధరలకు కారకులని దొంగ వ్యాపారులతోపాటు ధాన్యాన్నిల్వచేస్తున్నారని ఆరోపిస్తూ నిలువయ దాడులనుసైతం ఆర్థిక శాఖామాత్యులు బెదిరిస్తున్నారు బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనలేదా ఈ మాటను ఎత్తి వేయాలి ఆర్థికశాఖామాత్యులవారి ప్రకారం నిలువయదాడు లెవరు? మన త్రివరంలోని ముగురు జమీందారులా లేక కర్నూలులో ఆహారధాన్యాలోసం పడిగాపులు పడుతున్న మధ్యతరగతి ప్రజలా ఉద్యోగులూనా?

మన ఆర్థికశాఖామాత్యులవారి నిర్వచనాన్నుసరించి చూసుకొని ప్రతికే వ్యవసాయదారుడు వందలాది ఎకరాలపై పెరన్ని కలిగివున్న భూస్వామి కూడా రైతు వర్గానికే వస్తాడు.

లోటు బడ్జెట్ విధానాన్ని ఎక్కువగా అనుసరిస్తున్న కారణంగానే దేశంలో అధిక ధరల సమస్య ప్రధానంగా ప్రత్యక్షమైంది. గుప్త ధనం బ్యాంకుల రుణాలు కూడా అధిక ధరలకు దోహదం చేస్తున్నాయి

జాతీయాదాయం తరుగుదల

డబ్బు విలువలో జాతీయ ఆదాయాల మధ్య వ్యత్యాసం స్పష్టంగా కన్పడుతున్నది మొదటి ప్రణాళికా కాలంలో 12 శాతం డబ్బు విలువలో జాతీయాదాయాభివృద్ధి 18 శాతంఉన్నది ద్వితీయ ప్రణాళికాకాలంలో 29 శాతండబ్బు విలువలో పెరిగితే జాతీయాదాయం 20 శాతం మాత్రమే పెరిగింది వర్తమాన ప్రణాళికలో డబ్బు విలువలో 31 శాతం పెరిగితే జాతీయాదాయం 8 శాతానికి తగ్గింది

ఈ విధంగా మీ దర్యలే మీకు వ్యతిరేకంగా తిరుగబడేదుకు ప్రజలను రెచ్చగొడుతున్నాయి పన్నులభారం ప్రతినెలవారం ఎదుగుతూనేవుంది జీవితావసర వస్తువులైన వరవర కిరసనాయిలు అగ్గిపెట్టెలు 75 శాతం పన్నువసూళ్ళంగా విధింపబడినవి ఈ కారణంగా ధరలు పెరిగిపోవటం దొంగ వ్యాపారానికి దొంగ నిల్వలకు దారితీసే పరిస్థితి ఏర్పడటం జరుగుతున్నది

ప్రత్యామ్నాయ మార్గాలు

కొన్నింటినుగోనును పదిజీ ఫూరిగా స్వాధీనంచేసుకొన్న మహాసాధ్వి ఇందిరమ్మ తిని ఆవర్గంగా తీసుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆహార ధాన్య వ్యాపారాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలి వ్యాపారుల్లోద్వారా వ్యవసాయదారులకు అధికంగ అప్పులు మంజూరు చేసేదుకు ప్రభుత్వం వెంటనే తగు చర్యలు గైకొనాలి దొంగ నిల్వదారులకు అప్పులిచ్చే విధానాన్ని వ్యాపారులు విడదిపెట్టేలా ప్రభుత్వం చర్యలు గైకొనాలి

కమ్యూనిస్టు నాయకులు శ్రీ కృష్ణ తన ప్రసంగంలో ప్రాంతీయ అసమానత్వాలను గురించి ప్రస్తావిస్తూ తలవరి ఆదాయం పెరుగుదలలో ఆంధ్రప్రదేశ్ వివరిస్తానులో ఉన్నదని తలవరి విద్యుద్శక్తి వినియోగంలోనూ ఆంధ్రప్రదేశ్ తక్కువగా పేర్కొనబడిందనే అంశాలను ప్రభుత్వం గమనించటం మంచిదని రాష్ట్రపరిశ్రామికాభివృద్ధికి అత్యుత్తమమైన ప్రణాళికను ప్రభుత్వ రూపొందించవలసివుందని అన్నారు

ఈ విషయంలో లైసెన్సులు మంజూరు చేయటమే ప్రభుత్వ కర్తవ్యంకాదని లైసెన్సులు తీసుకొన్నవాడు ఫ్యాక్టరీనునిర్మించేలా మార్చవలసిన బాధ్యత కూడా ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు లైసెన్సువాడులు తమ లైసెన్సులను అమ్ముకున్న సందర్భాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు

ప్రజలపై పన్నుల భారాన్ని పెంచకుండానే ప్రణాళికా వనరులను పెంపొందించే దుకు పెక్కు ప్రత్యామ్నాయ మార్గాలను తన ప్రసంగాన్ని ముగిస్తూ శ్రీకృష్ణ సూచించారు ధ్యాంకులను విదేశీ వ్యాపారాన్ని జాతీయం చేయాలని ఆయన కోరారు

ప్రభుత్వ యంత్రాంగాన్ని సమూలంగా సంస్కరించాలి

బడ్జెట్‌పై శాసనమండలిలో సాధారణ చర్చను ముగిస్తూ శ్రీ సదాశివన్ ప్రసంగం

(విశాలాంధ్ర విశేషకరి)

హైదరాబాద్ మార్చి 8

ప్రభుత్వయంత్రాంగంసంస్కరణకు కమిటీవేసినా ఆకమిటీ యథాప్రకారమే ముందకొడతనంగాను, శాస్త్రాలతోను పొగుతూందనీ ఈ యంత్రాంగాన్ని సమూలంగా మార్చాలనీ కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ బసుకలు సదాశివన్ నేడు శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చ ముగించుతూ అన్నారు పరిపాలన యంత్రాంగానికి తలబరువు ఖర్చు అవుతూందనీ దీనిని అరికట్టాలని ఆయన అన్నారు

(శ్రీ సదాశివన్ ప్రసంగంలో కొంతభాగాలను ఇవివరకే ఇచ్చాము మిగిలిన భాగాలను నేడు ఇస్తున్నాము)

మన రాష్ట్ర బడ్జెట్ రు 180 కోట్లలో రాష్ట్ర స్థాయిలో పరిపాలన యంత్రానికి రు 20 కోటు అవుతూందనీ ఇతర శాఖలు అప్పుకూడా కలిపితే మొత్తం 30 కోటు అవుతూందనీ ఈ విధంగా అప్పు పెరిగిపోవడమే గాని సామర్థ్యం పెరగడంలేదనీ అన్నారు

అప్పులు ఎక్కువ కూడా భారాలోడనీయగా ఉంది 1965 66 నాటికి అప్పు రు 432 కోట్లు పెరుగుతుంది దీనిపై వడీ తీర్చడానికి రు 25 చెల్లించాల్సి ఉంటుంది మన రాష్ట్ర ఆదాయం కంటే ఎక్కువ అప్పుచేయరాదు రాజ్యాగనిబంధనలో ఉంది

ప్రభుత్వశాఖల అధిపతులు మంజూరైన దానికంటే 10 శాతం ఎక్కువ ఖర్చుచేయరాదని ఉన్నప్పటికీ 60 శాతం నూటికి మూరుపాలు కూడా ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఇటీవల బడ్జెట్‌లో ఇది ఎక్కువ అయింద దీనిని తగ్గించుకోవాలని అన్నారు

ఆడిట్ నివేదికలో లైబనడిక అనేక అవకతవకలను శ్రీ సదాశివన్ వివరించారు దీనినిబట్టి ఆర్థికశాఖమీద మంత్రికి పటులేదని స్పష్టమవుతూందన్నారు

బెల్లంపల్లి ఎనవుల ఫ్యాక్టరీలో అనేక అక్రమాలు జరిగాయని తానికి పేరువచ్చిన ఉద్యోగులను పాంకేతిక పరిజ్ఞానం లేని వారిని ఆ ఫ్యాక్టరీ మూతబడిన తరువాత తిరిగి మళ్ళీ ఫ్యాక్టరీకి పేరాసే దీని పరిణామంగా ఆ ఎడువుల ఫ్యాక్టరీహూడా నష్టమేర నడుస్తుందనీ ఇదివరా దాదాపుగానే అన్నారు ప్రభుత్వ రంగంలో పరిశ్రమలను ఈ విధంగా అసమర్థులైన అంతగొంతులైన వారి చేతుల్లో పెట్టి అవి లాభసాటిగా నడవాలంటే ఎలా నడుస్తాయని అడిగారు. ఈ ఉద్యోగులలో కొందరిపై శేనుబుకూడా నడుస్తున్నాయనీ అయినప్పటికీ తిరిగి వారికి ఉద్యోగాలు ఇచ్చారనీ అన్నారు

మళ్ళీ ఎనవుల ఫ్యాక్టరీహూడా మూసివేయడం జరిగిందనీ కాంట్రాక్టు ప్లాంటు నాశనం అయిపోయిందనీ అందుకు కారణం పాంకేతిక పరిజ్ఞానంలేని ఉద్యోగులను నియమించడమేనన్నారు ఇవి చాలా దారుణమైన విషయాలనీ ఇందుపై విచారణ జరిపించాలని దీమాండు చేశారు.

ఆర్ టి సి లో బస్సుల అద్దాన్ని స్థితి గురించి చెబుతూ పెర్సు స్టార్టర్లు వచ్చిన మరుసటి రోజుననే అవి బజారులో అమ్ముకానికి సిద్ధమౌతాయనీ ఈ విధంగా ఆర్ టి సి కొనుగోలులో స్టోర్సులో పెద్ద ఎత్తున కుంభకోణం పాగిపోతుందని అన్నారు

పైకాం మందదార ఫ్యాక్టరీలో 90 లక్షలు లాభం వచ్చేది. యిప్పుడు 20 లక్షలకు పడిపోయిందనీ, మందదార రికవరీ కూడా తగిపోయిందనీ అన్నారు

అంతకంటే ఘోరమైన విషయం ఏమంటే ఇటీవల ఒక సంవత్సరం ఫ్యాక్టరీ వుత్పత్తిలో పగభాగం ఫ్యాక్టరీ గోడౌను లో నిల్వ ఉండిపోయిందనీ బైటమందదార లేదనీ ప్రణాళికగ్గోడ పడుతున్న సమయంలో కేంద్రప్రభుత్వం ఉత్పత్తులేదని ఇంత మందదార నిల్వ ఉండడం దారుణమనీఅన్నారు

రాజమండ్రి పేపరుమిల్లును ఉద్యోగుల దినాలాటిలోని చివరకు ప్రైవేటు రంగానికి దానాత్తం చేసేస్థితికి తెచ్చారనే అజాండాహీ మిల్లులో ప్రభుత్వ బాటాన్ని అమ్మివేయడానికి కూడా నిర్ణయించారనీ ఇక ప్రభుత్వ రంగంమీద విశ్వాసం ప్రజలకు కల్గాలంటే సీరియస్‌గా కల్గుబడుతుందనీ అడిగారు

పదవుల ఆంధ్రులకు వనులు తమిళులకు లభించుతున్నాయనీ ఆంధ్రకు ఉద్దేశించిన అనేక పరిశ్రమలు దక్షిణానికి పోతున్నాయనీఅన్నారు

నీమెంటు ఇబుసు ఉక్కు వాటా విషయంలో అన్యాయం జరుగుతుందని అన్నారు

రైల్వే మందరంలో గుంతకల్లు వాగ్లేరు డివిజన్లను చేర్చకపోవడం వలన ఆ ప్రాంతాలలో వివిధ రాష్ట్రాల ఉద్యోగులమధ్య కలహాలు రేగుతాయని అన్నారు. అందుచేత నిలుగా మూతపడిందనీ కాంట్రాక్టు ప్లాంటు నాశనం అయిపోయిందనీ అందుకు కారణం పాంకేతిక పరిజ్ఞానంలేని ఉద్యోగులను నియమించడమేనన్నారు ఇవి చాలా దారుణమైనవి మన మనీ ఇందుపై విచారణ జరిపించాలని దీమాండు చేశారు.

ఆర్ టి సి లో బస్సుల అద్దాన్ని స్థితి గురించి చెబుతూ పెర్సు స్టార్టర్లు వచ్చిన మరుసటి రోజుననే అవి బజారులో అమ్ముకానికి సిద్ధమౌతాయనీ ఈ విధంగా ఆర్ టి సి కొనుగోలులో స్టోర్సులో పెద్ద ఎత్తున కుంభకోణం పాగిపోతుందని అన్నారు

పైకాం మందదార ఫ్యాక్టరీలో 90 లక్షలు లాభం వచ్చేది. యిప్పుడు 20 లక్షలకు పడిపోయిందనీ, మందదార రికవరీ కూడా తగిపోయిందనీ అన్నారు

అంతకంటే ఘోరమైన విషయం ఏమంటే ఇటీవల ఒక సంవత్సరం ఫ్యాక్టరీ వుత్పత్తిలో పగభాగం ఫ్యాక్టరీ గోడౌను లో నిల్వ ఉండిపోయిందనీ బైటమందదార లేదనీ ప్రణాళికగ్గోడ పడుతున్న సమయంలో కేంద్రప్రభుత్వం ఉత్పత్తులేదని ఇంత మందదార నిల్వ ఉండడం దారుణమనీఅన్నారు

రాజమండ్రి పేపరుమిల్లును ఉద్యోగుల దినాలాటిలోని చివరకు ప్రైవేటు రంగానికి దానాత్తం చేసేస్థితికి తెచ్చారనే అజాండాహీ మిల్లులో ప్రభుత్వ బాటాన్ని అమ్మివేయడానికి కూడా నిర్ణయించారనీ ఇక ప్రభుత్వ రంగంమీద విశ్వాసం ప్రజలకు కల్గాలంటే ఏవిధంగా కల్గుబడుతుందనీ అడిగారు

పదవుల ఆంధ్రులకు వనులు తమిళులకు లభించుతున్నాయనీ ఆంధ్రకు ఉద్దేశించిన అనేక పరిశ్రమలు దక్షిణానికి పోతున్నాయనీఅన్నారు

నీమెంటు ఇబుసు ఉక్కు వాటా విషయంలో అన్యాయం జరుగుతుందని అన్నారు

రైల్వే మందరంలో గుంతకల్లు వాగ్లేరు డివిజన్లను చేర్చకపోవడం వలన ఆ ప్రాంతాలలో వివిధ రాష్ట్రాల ఉద్యోగులమధ్య కలహాలు రేగుతాయని అన్నారు. అందుచేత ఈ రెండు డివిజన్లను మూతన జోన్‌లో చేర్చాలని అన్నారు.

విశాఖపట్నంలో ఉన్న కార్టెర్స్ కంపెనీకి విద్యుద్శక్తి కి పైనలకు కాదు చౌకగా యిస్తున్నారనీ కాని మన రాష్ట్రంలో యిళదులకు కి నయా పైసలనుండి 11 పైసల వరకు యిస్తున్నారనీ ఇది విదేశీ గుత్త కంపెనికి ఈ సౌకర్యాలు యివ్వడం వలన మన రాష్ట్రానికి రు 10 15 లక్షల వరకు నష్టం వస్తూందన్నారు దీనికి బాధ్యుడు ఎవరో ఆర్థిక మంత్రి చెబుతారా? దీనిపై విచారణ జరిపిస్తారా? అని అడిగారు

చిన్న పరిశ్రమల పేరిట విద్యాక పెనికి విద్యుద్శక్తి పరిశ్రమల ఫ్యాక్టరీని యిచ్చారనీ రాష్ట్రంలో లఘుపరిశ్రమలకు సాయం చేయటం పోయి కోటీశ్వరులకు లాభం చేకూర్చుతున్నారని అన్నారు

ఆంధ్రదేశంలోని చిన దిగుమతుల కన్జ్యూమర్ కార్యాలయం ఎదేశీమారకం కార్యాలయం రాష్ట్రాలలోకాక పరాయి రాష్ట్రాల్లో ఉండటం అవమానకరమని అన్నారు

ఆహార సమస్యగురించి మాట్లాడుతూ దొంగ నిల్వలు అనేకం ఇటీవల పట్టబడ్డాయనీ వాటిని ప్రభుత్వం గోదాములలోకి తీసుకుపోకుండా మిల్లర్లవద్దనే ఉండడం తెలిసి తక్కువవనియనీ అన్నారు ఆహార కార్పొరేషన్ వారిని రైతులనుండి ధాన్యాన్ని సేకరించాలని అన్నారు ఆస్ట్రేలియా ఇంగ్లండు మొదలైన అనేకదేశాలలో ఆహార యావత్తు ప్రభుత్వ యాజమాన్యాన ఉంటే మన రాష్ట్రంలో ఎందుకు ఉండరాదని అన్నారు. రాష్ట్రంలో ఏర్పాటుచేసే ఆహార మండలాలను జోన్సును) రద్దుచేయాలని వ్యాపారులు వత్తిడి తెస్తున్నారనీ ఈ ఒత్తిడికి లొంగరాదనీ రాష్ట్రంలో 2½ లక్షల టన్నులు కాక కనీసం 4 5 లక్షల విన్నులైనా నిల్వ జేయాలనీ అన్నారు

మద్య పెన్నార్ ప్రాజెక్టు కింద పీడు సరవరా చేయడి లో దాలా జాప్యం జరుగుతూందనీ సుమారు 35 వేల ఎకరాలకు ఈ విధంగా నీరు అందలేదనీ అన్నారు

అనంతపురంలో ఎరువులు ఉన్నప్పటికీ రవ నిర్వహించలేదనీ సాయితో సంపిణీ జరగడంలేదనీ అవసరమైనప్పుడు యివ

రేడియో

బుధవారం, మార్చి 10
శక 1886 ★ ఫాల్గుణ 19

విజయవాడ

347.1 మీ (340 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ: 6-40 అం॥ వా॥ 6-45 భక్తిసంగీతం-గోపికాగీతాలు 6-55 సూక్తి ముక్తావళి-భగవద్గీత: 7-00 తె॥ వా॥ 7-15 సంకీర్తనం-భక్తి పాటలు: 7-30 గానలహరి: 7-45 సితార్: 8-00 అం॥ వా॥ 8-15 లలిత సంగీతం 8-30 మీనాక్షి రామనాథన్ 8 00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు 1-00 హైదరాబాద్ రిలే: 1-30 లలిత సంగీతం 1 40 అం॥ వా॥ 1 50 తె॥ వా॥ 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6 05 ప్రాం॥ వా॥ 6-15 ప్రస్తుతాంశం హైదరాబాద్ 6-20 గ్రామస్థులకు 7-00 తె॥ వా॥ 7-15 గ్రామస్థులకు: 7-30 నరవ విశేషిణి: 7-40 హిందీప్రసంగం 7 50 విరామసంగీతం 8-00 చారులత (రేడియో డ్రామా కథకు నాటకీకరణ): 8-30 ఏర్పాటుసంగీతం 8-45 వాద్యబృందం: 8-50 ఈరోజు పార్లమెంట్ 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం॥ వా॥ 9-15 ఆంగ్లమున 9-25 విరామ సంగీతం: 9 30 ఢిల్లీ రిలే 9 45 లలిత సంగీత: 10-00 గోటువాద్య 10 30 అం॥ వా॥ 10-35 సమాప్తి జన గణ మన

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ: 6-40 అం॥ వా॥ 6-45 భక్తిసంగీతం-గోపికాగీతాలు 6-55 సూక్తి ముక్తావళి-భగవద్గీత: 7-00 తె॥ వా॥ 7-15 సంకీర్తనం-భక్తి పాటలు: 7-30 గానలహరి: 7-45 సితార్: 8-00 అం॥ వా॥ 8-15 లలిత సంగీతం 8-30 మీనాక్షి రామనాథన్ 0 00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ) 12 10 హైదరాబాద్ రిలే: 12-30 ఢిల్లీ రిలే: 1-00 మహిళాసమాజం: 1-30 ఇంటర్‌నాయ్ అడిస్కాస్ 1-40 హిందీ॥ వా॥ 1 50 తె॥ వా॥ 2-00 వాతావరణ సూచన కన్నడ శ్రోతలకు 2 10 ఉ॥ వా॥ 2-20 వయోలిన్ 2 30 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం॥ వా॥ 6-15 ప్రస్తుతాంశము: 6-20 హైదరాబాద్ రిలే: 7-00 తె॥ వా॥ 7-15 హైదరాబాద్ రిలే: 7-30 చిత్రకథనం: 8-00 ఢిల్లీ రిలే 8 30 సితార్: 8-50 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం॥ వా॥ 9-15 ఉ॥ వా॥ 9-30 ఢిల్లీ రిలే: 9-45 స్కెచ్ (ఉర్దూ): 10-15 సితార్: 10-30 అం॥ వా॥ 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి జనగణమన

కడప

285.5 మీ (1180 కిలోసై)

విశాఖపట్నం

322.8 మీ (930 కిలోసై)

సాయంత్రం 6.00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (9355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6 30 హైదరాబాద్ ఎ॥ రిలే: 7-45 సమాప్తి
60.12 మీ (4990 కిలోసై)
8-00 హైదరాబాద్ ఎ॥ రిలే: 9-00 ప్రసార సమాప్తి
42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
మధ్యాహ్నం 11 45 వయోలిన్: 12 30 హైదరాబాద్ ఎ॥ రిలే: 1 30 వయోలిన్: 1-40 హైదరాబాద్ ఎ॥ రిలే: 2 01 జి॥ ఎస్ బాలసుబ్రహ్మణ్యం: 2 30 ప్రసార సమాప్తి.
60.12 మీ (4990 కిలోసై)
సాయంత్రం: 6-00 హైదరాబాద్ ఎ॥ రిలే: 6-20 గ్రామస్థులకు: 7-00 తె॥ వా॥ 7-15 గ్రామస్థులకు: 7-30 హైదరాబాద్ ఎ॥ రిలే: 8-00 వయోలిన్: 8-55 హైదరాబాద్ ఎ॥ రిలే: 9 15 చెన్నకోతగ వార్తలు: 9-30 హైదరాబాద్ ఎ॥ రిలే: 9-45 మీనాక్షి రామనాథన్: 10-30 హైదరాబాద్ ఎ॥ రిలే: 10 35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.96 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం॥ వా॥ 6-45 మంగళ గానం: 7-00 తె॥ వా॥ 7-15 వాద్యగోష్ఠి: 7-30 ఆల్ ఇండియా శ్రీకంఠన్: 8-00 అం॥ వా॥ 8-15 ప్రసార సమాప్తి
4190 మీ (7160 కిలోసై)
మధ్యాహ్నం: 12-00 కార్మికులకు: 12-30 ప్రసార సమాప్తి 1-00 కదంబం: 1-30 అం॥ వా॥ 1-40 గీతమంజరి, 1-50 తె॥ వా॥ 2-00 ప్రసార సమాప్తి
ప్రభుత్వాన్ని ఏర్పరచటంలో ఏ యితర గ్రూపులతో మీరు సహకరించుతారని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం యివ్వడానికి నిరాకరించారు.

సంబూద్రిపాద్ ఇంకా ఇలా చెప్పారు:

"గవర్నరుకు నేను అందజేసిన పత్రంలో చెప్పిన అంశాలు సిద్ధాంతరీత్యా ఆచరణ యోగ్యమయినట్టివి గవర్నర్ వివిధ పార్టీల నాయకుల్ని పిలవకుండానే ఏకక్ష పార్టీకి పూర్తి మెజారిటీ లేదు గనుక ప్రభుత్వం ఏర్పడ లేదు అని భావించడానికి వీలులేదు వివిధ పక్షమధ్య తీవ్రమయిన సున్నితమయిన చర్చలు సంప్రదింపులముందు ఆగమన్నవి అవసర్యంలో అనేక అవకాశాలు కల్పించవచ్చు.

డిటెన్యూలను విడిచిపెట్టడం కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రప్రథమ కర్తవ్యం. ప్రథమ పార్టీగా వచ్చినపార్టీలోని 29 మంది శాసన సభ్యుల్ని మొత్తం ఒక పార్టీ నాయకత్వాన్ని ఇంకా జైళ్లలో వుంచటం పెద్ద నేరం.

పోటీపార్టీ వారి కార్యకలాపాలను గురించి పార్లమెంటులో నందా చేసిన ప్రకటన మొదటి నుంచీదినకరవరకూ అబద్ధాల పుట్టఅనిఅన్నారు

ప్రభుత్వం ఏర్పాటుచేసే విషయమై నేనింకా ఇతర పార్టీలతో నిజమైన సంప్రదింపులు ప్రారంభించలేదని సంబూద్రిపాద్ అన్నారు

రాష్ట్ర యస్ యస్ పి అధ్యక్షునితో ఇష్టాగోష్ఠి సంప్రదింపులు నడ్డుకు జరిపానని చెప్పారు

కేరళ ప్రజల తీర్పు మన్నించాలని నందా సూచన?

న్యూఢిల్లి మార్చి 7

కేరళ ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును మన్నిస్తూ మంత్రివరం ఏర్పాటు చేయడానికి పోటీ కమ్యూనిస్టు పార్టీకి అవకాశ మివ్వాలని గత శుక్రవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో హోం మంత్రి నందా సూచించారని అయితే ఈ సూచనను మంత్రివరం తిరస్కరించిందని ఢిల్లీనుంది వెలువడే 'స్టేట్స్‌మన్' పత్రిక ప్రత్యేక విలేకరి వ్రాస్తున్నారు

ఏది ఏమైనా కేరళలో సూతన ప్రభుత్వం ఏర్పాటుకుగల అవకాశాలపై రాష్ట్ర గవర్నరు నుంది నివేదిక అందినతరువాతనే ఈ విషయమై తుదినిర్ణయం జరుగుతుందట

కేరళ ఎన్నికల ఫలితాలు

కాంగ్రెస్ నాయకత్వం దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ మార్చి 8

కేరళ ఎన్నికల ఫలితాలు కేంద్ర ప్రభుత్వానికి తీవ్రమైన దిగ్భ్రాంతి కల్పించాయనేది ప్రభుత్వ వర్గాలలోనూ పాలకపార్టీ నాయకత్వంలోనూ అతి స్పష్టంగా కన్పిస్తూవుంది.

ఎన్నికలగురించి కేంద్ర ప్రభుత్వం అంచనాలు పూర్తిగా తప్పాయి జనవరి మాసాంతంలో శ్రీ నందా కేరళ వెళ్ళివచ్చారు ఆయన చెప్పిన దానిబట్టి అప్పుడు కాంగ్రెసు కేంద్ర నాయకత్వం తమ పార్టీకి 40 45 స్థానాలు కేరళ కాంగ్రెసుకు 15 పోటీ కమ్యూనిస్టు పార్టీకి 30 కమ్యూనిస్టుపార్టీకి 18 ముస్లిం లీగ్‌కు 12 యస్ యస్ పి కి 10 స్థానాలు లభించవచ్చునని అందనావేశారు.

ఈ అంచనా మేరకు రాష్ట్రపతి పాలన తప్పదని ఆశ పడరింది అయితే పోలింగ్‌కు యింకా మూడురోజులు మాత్రమే వ్యవధి వుండగా పోటీపార్టీ విజయావకాశాలు హెచ్చినట్లు ఢిల్లీకి సమాచారం అందింది

హోం మంత్రిత్వశాఖ వెంటనే డిటెన్యూల విషయంపై కొత్త పుత్తర్వులను జారీచేసి ఇ కొత్త మంత్రివరం యేర్పరిచే అధ్యక్షపాలన క్రింద గవర్నర్ జారీ చేసిన పుత్తర్వు రద్దుకావచ్చునే అవ హనతోనే యీ దర్యతీసుకొన్నది రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యేర్పడితే అవకాశం ఎలానూ లేదని అప్పటికే స్పష్టమైంది కాంగ్రెసేతర లేదాకాంగ్రెస్ వ్యతిరేకప్రభుత్వం యేర్పడితే డిటెన్యూల విడుదల బాయం అని కేంద్ర ప్రభుత్వం భావించింది.

ఎన్నికల ఫలితాలు అదినుంది కేంద్రప్రభుత్వానికి బంగారునే కలిగిస్తున్న వచ్చాయి మాజీ ముఖ్యమంత్రి శ్రీ శంకర్ ఓటమి తమపార్టీ ప్రతిష్ఠకే పెదెబ్బగా వారు భావించారు

కేరళకాంగ్రెస్ ఎజయాలుకూడా వారికి దాలా బాధాకరంగానే పరిణమించాయి

ఆంధ్రంలో తిరుగుబాటు కాంగ్రెస్ వర్గానికి విజయం లభించిన దువల్ల దా ఆంధ్ర రాష్ట్రం యితరరాష్ట్రాలపైగూడా విధిగావుంది తీరుతుందని కాంగ్రెసు అధిష్ఠానవరం ఆదుర్దాచెందనారంభించింది

కేరళకాంగ్రెస్ గెలుపువార్త విని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నాడార్ స్వయంగా దాసు విచ్ఛాతి చెందారు. ఎన్నికలస్థుల ఓటలు సమీకరించుకొని తిరుగుబాటు కాంగ్రెసువాడుల్ని గట్టిగా శిక్షించవచ్చని ఆయన ఆశించారు. ఆ వ్యూహం తలక్రిందులవడంతో తిరుగుబాటు కాంగ్రెసువాదులో కొంతమందిపైనా బుజగించి తిరిగి పార్టీలోనికి రాబట్టు కోవాలని వాదిస్తూ వచ్చిన శ్రీ యస్ కె పాటిల్ వారికి బలం చేకూరింది శ్రీ నాడార్ విధానాలకు కేరళ ఎన్నికల్లో తగిలిన ఈ ఎదురుదెబ్బ మున్ముందు కాంగ్రెస్‌సలన పైనాఆయన స్వీయప్రతిష్ఠపైనా తీవ్రమైనప్రభావాన్ని కలిగించక తప్పదని సర్వత్రా భావించుకున్నాము (ఐపిఎ)

పోటీ కమ్యూనిస్టుల విడుదలకై డిమాండు

ఆర్ ఎస్ పి నాయకుడు శ్రీ శ్రీ కంఠన్‌నాయర్ ప్రకటన

క్విలాన్ మార్చి 8

"దేశ లో ప్రజాతంత్ర నైతిక ప్రమాణాలు పూర్తిగా కరిలమై పోయాయి" దానితో పోల్చి చూస్తే కేరళలో ఐక్యసంఘటన పాలన ఎంతో ఉన్నతమయిన "స్వర్ణయుగం" మాత్రమేనని ఐక్యసంఘటన కన్వీనరు శ్రీ ఎన్ శ్రీకంఠన్ నాయర్ ఎం పి అన్నారు

రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ శ్రీ కంఠన్ నాయర్ నేడొక ప్రకటన చేస్తూ కేరళ ఎన్నికలలో మతతత్వం వర్సే సర్వత్రా విజృంభించిం దన్నారు.

కులమత తత్వాలు విజృంభణంగా పెరిగిపోవడం చేతనే నేడు ఏ ఒక్క పార్టీకి మెజార్టీ రాకపోవడమూ వేరువేరు పార్టీలు కలిసిఆయినా ప్రభుత్వాన్ని ఏర్పరచగల స్థితి లేకపోవడమూ జరిగిందన్నారు

ప్రభుత్వం ఇప్పుడు చేయవలసింది ఒక్కటే ఎన్నుకోబడిన అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలను ఎడుదల చెయ్యాలి ప్రభుత్వాన్ని ఏర్పరచే మారం ఏదోయాదుకోమని వారి నాయకుని అడగాలి" అన్నారు.

డిటెన్యూలను విడుదల చేయాలని వాజ్‌పాయ్ ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 7

కేరళ ఎన్నికలధృష్ట్యా ప్రభుత్వం డిటన్యూలను విడుదల చేయడమో లేక కోర్టులో వారిపై విచారణ జరిపించడమో అవసరమని జనసంఘ్ నాయకుడు వాజ్‌పాయ్ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

అయన ఇలా అన్నారు

అతివాద కమ్యూనిస్టుల డిటెన్షన్‌ను జనసంఘ్ సంపూర్ణంగా బలపరుస్తూ వచ్చింది కాని వారిని విడుదల అయినా చేయాలి లేక కోర్టులో వారిపై విచారణ జరిపించాలనే కోర్కెను ఇప్పుడు కాదనలేము వారిపై కోర్టులో విచారణ జరా జరిపించగాని ప్రభుత్వానికి ఇష్టంలేకపోతే వారిని విడుదలచేసి దాణకీయంగా ఎదుర్కొనాలి

ఎన్నికలముందు పోటీపార్టీ నాయకులను అరెస్టు చేయడం ఎంతతప్పో కేరళ ఎన్నికలలో వారి విజయం రుజువు చేస్తున్నదని ఏ యస్ ఏ నాయకుడు శ్రీ కామత్ ప్రకటించారు.

కేరళ శాసనసభ ఎన్నికల్లో వివిధ పార్టీలకు వచ్చినవోట్లు

తిరువనంతపురం మార్చి 7

కేరళ శాసనసభ ఎన్నికలలో వివిధ పార్టీలకు వచ్చిన మొత్తం ఓట్లు వివరాలు ఈ దిగువ విధంగా వున్నాయి

పార్టీ పేరు	పోటీచేసిన సీట్ల సంఖ్య	గెల్చుకున్న సీట్ల సంఖ్య	వచ్చిన మొత్తం ఓట్లు
కాంగ్రెస్	133	36	21 25 749
పోటీ కమ్యూనిస్టుపార్టీ	73	40	12 07 878
కమ్యూనిస్టుపార్టీ	78	8	5 13 284
యస్ యస్ పి	29	13	4 98 089
ముస్లింలీగ్	16	6	2 88 919
తిరుగుబాటు కాంగ్రెస్	54	23	7 91 020
జనసంఘ్	16	—	32 930
స్వతంత్ర	14	1	47 105
ఆర్ యస్ పి	11	—	77 107
పి యస్ పి	8	—	22 764
కర్షకతొఇలాలపార్టీ	7	1	41 501
ముస్లిమ్ కర్షక యూనియన్	3	—	16 059
రిపబ్లికన్‌పార్టీ	3	—	4 702
పార్వర్డ్‌బ్లాక్	2	—	2 884
డి యం కె	2	—	8 998
ఇండిపెండెంటు	71	10	6 82 281

భారత్ పట్లు చైనా వైఖరి తప్పు

సోషలిజం నిర్మాణంలోకూడా పొరపాట్లు చేసిందని సంబూద్రిపాద్ ఒప్పుకోలు

తిరువనంతపురం మార్చి 7

కేరళ ఎన్నికలలో పోటీ కమ్యూనిస్టు పార్టీ సాధించిన విజయాలు చైనాకు కొత్త ప్రోత్సాహాన్ని కలుగజేసే అవకాశం వున్నదా అని నేడిక్కడ పత్రికా విలేకరులు పోటీ పార్టీ నాయకుడు శ్రీ సంబూద్రిపాద్‌ను ప్రశ్నించగా ఆయన సమాధానమిస్తూ ఆ విషయం తనకు తెలియదని ఒక వేళ అలాంటిది ఏదైనా జరిగితే అందుకు శ్రీ నందా బాధ్యత వహించవలసింది వుంటుంది అన్నారు

కేరళ ఎన్నికల ఫలితాల దృష్ట్యా కేంద్ర హోమ్ మంత్రి శ్రీ నందా రాజీనామా యివ్వవలసిన అవసరం వున్నదంటారా అని మరొక విలేకరి ప్రశ్నించగా అలాటి అవసరంకలదని తమ పార్టీ భావిస్తే ఆ దిమాండు కోసం తమ పార్టీ ఆందోళన చేస్తుందని సమాధానమిచ్చారు

చైనాపట్ల మీపై ఒరి ఏమిటి అని ఒకవిదేశీ విలేకరి ప్రశ్నించగా శ్రీ సంబూద్రిపాద్ ఇలా జవాబిచ్చారు:

స్థూలంగా చెప్పాలంటే సోవియట్‌ని నిర్మిస్తున్న దేశం చైనా సోవియట్ నిర్మాణంలో ఆ దేశం తీవ్రమైన పొరపాట్లు చేసినట్లు కన్పిస్తున్నది ఇండియాపట్ల ఆ దేశం అవలంబించిన వైఖరి తప్పు

భారత - చైనా సరిహద్దు వివాదం గురించి పత్రికా విలేకరులు ప్రశ్నించగా ఎప్పుడూ అదే గొడవా? కనీస కొంతకాలం దానిని గురించి మాటాడకుండా వూరుకోరాదా? అని ఆటూ శ్రీ సంబూద్రిపాద్ ఇంకా ఇలా పేర్కొన్నారు:

భారత - చైనా సరిహద్దు వివాదం విషయంలో మా పార్టీపై గత రెండేళ్ళుగా ఆరోపణలు చేస్తూ నే వచ్చారు. ఈ ఎన్నికలలో కూడా ఆ ఆరోపణలను ధారాళంగా మాపై మోపారు పరిశీలించిదోమీరుచూశారు

కేరళ ఎన్నికల ఫలితాలను బట్టి నిజమైన కమ్యూనిస్టు పార్టీ మీదేనని ఒజవు అయినట్టు మీరు భావిస్తున్నారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా దానిని మీరే తేల్చండి అని ఆయన సమాధానమిచ్చారు.

నేనేం చెప్పను? మాకు అత్యధికస్థానాలు లభించాయి వారు(కమ్యూనిస్టుపార్టీ వం) అత్యధికంగా డిపాజిట్లు కోల్పోయారు అని శ్రీ సంబూద్రిపాద్ అన్నారు

ఈ ఎన్నికల ఫలితాలను బట్టి మీకో బయం కావడానికి కమ్యూనిస్టుపార్టీ కొత్త ప్రయత్నం ప్రారంభిస్తుందా అన్న ప్రశ్నకు శ్రీ సంబూద్రిపాద్ సమాధానమిస్తూ ఆ విషయం వారినే అడగండి అన్నారు

తాను మనీడుకు పాతిక రూపాయల విరాళం యిచ్చానన్నదం నిజం కాదని అయితే తన పేరిట ఒక ముస్లిం పాఠశాలకు ఆ విరాళం ఒసగబడిందని ఆ విరాళాన్ని తన పేరుతో ఎవరో యిచ్చారని ఆ ఎదయం తరువాత చాలాకాలానికి తన దృష్టికి వచ్చిన దని శ్రీ సంబూద్రిపాద్ పత్రికా గోష్ఠి ఎదరిచారు.

కేరళ ఎన్నికల్లో వివిధ పార్టీలకు వచ్చినఓట్లు నిష్పత్తి

తిరువనంతపురం మార్చి 6

ప్రజాసంబంధాలశాఖ కేరళ శాసనసభకు మార్చి 4 న జరిగిన ఎన్నికల్లో వివిధపార్టీలు సంపాదించిన ఓట్ల వివరాలను ప్రకటించింది

ఈ ఎన్నికలో కాంగ్రెసుపార్టీ మొత్తం 133 స్థానాలకు అభ్యర్థులను పోటీ పెట్టి 36 స్థానాలను సంపాదించుకొన్నది. కాంగ్రెసు పార్టికి 32 5 శాతం ఓట్లు వచ్చాయి

పోటీ కమ్యూనిస్టుపార్టీ 73 సీట్లకు పోటీచేసి 40 స్థానాలలో గెలుపొందింది. పోటీ పార్టికి మొత్తం 19 5 శాతం ఓట్లు వచ్చాయి

తిరుగుబాటు కాంగ్రెస్ 54 సీట్లకు పోటీచేసి 23 స్థానాలు సంపాదించుకొన్నది 12 4 శాతం ఓట్లు ఆ పార్టికి వచ్చాయి

కమ్యూనిస్టుపార్టీ 78 సీట్లకు పోటీచేసి మూడు స్థానాలలో గెలుపొందింది 7 6 శాతం ఓట్లు వచ్చాయి

యస్ యస్ పి 8 5 4 శాతం ముస్లిం లీగ్‌కు 8 7 శాతం ఓట్లు వచ్చాయి

ఇండిపెండెంటు గుర్తింపబడని పార్టీల అభ్యర్థులలోనూ 18 9 శాతం ఓటు ఎదాయ

మొత్తం 85 8 లక్షల ఓటర్లకుగాను 65 3 లక్షల మంది ఓటరు తమ ఓటను వినియోగించుకున్నారు (76 4 శాతం ఓట్లు పోలయినాయి)

మొత్తం సీట్లు 133
మొత్తం ఓట్లు 85 87 400

72 స్థానాల్లో పోటీచేసిన 109 ఇండిపెండెంట్లకు వచ్చిన మొత్తం ఓట్లు పైన ఇవ్వబడినాయి

గెలిచిన 10 మంది ఇండిపెండెంట్లలో 5 గురు ముస్లీం లీగు పోటీపార్టీ తోడ్పాటుతో గెలిచారు. ఒకరు తిరుగుబాటు కాంగ్రెస్ వాదుల సహకారంతో గెలిచారు.

బెంగాల్ టీచర్ల సమ్మె విరమణ

కలకత్తా మార్చి 7

వేతనాలు పెంచాలని డిమాండు చేస్తూ ఫిబ్రవరి 19 వ తేదీ నుండి సమ్మె చేస్తున్న పశ్చిమ బెంగాల్ సెకండరీ స్కూళ్ళ ఉపాధ్యాయులు నేడు సమ్మెను విరమించారు

మార్చి 9 వ తేదీ నుండి ఉపాధ్యాయులందరినీ పనిలో చేరవలసిందిగా బెంగాల్ ఉపాధ్యాయ సంఘ కార్యవరం నేడిక తీర్మానం ద్వారా ఎజప్తి చేసింది

పోటీపార్టీపైమన్నాత్ పద్మనాభన్ అక్కసు

మరింత కఠినచర్యలు తీసుకోవాలని ప్రకటన

తిరువనంతపురం మార్చి 7

కేరళలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశం పోటీకమ్యూనిస్టు పార్టీకి యివ్వరాదని ప్రజాస్వామికవాదులకు మాత్రమే ఆ అవకాశాన్ని కల్పించాలని శ్రీ మన్నాత్ పద్మనాభన్ నేడు ప్రకటించారు

కమ్యూనిస్టులపైన ముఖ్యంగా "అతివాద కమ్యూనిస్టులపైన" కేంద్ర ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు

కేరళలో జరిగిన ఎన్నికలలో పోటీకమ్యూనిస్టు పార్టీకి పాలనాధికారాన్ని ప్రజలు యిచ్చారని చెప్పడం సరికాదని నాయర్ సర్వీస్ సొసైటీ నాయకుడు శ్రీ మన్నాత్ పద్మనాభన్ నేడు తిరువన తపురంలో ప్రకటించారు.

రాష్ట్రాన్ని పాలించే అధికారం పోటీ కమ్యూనిస్టుపార్టీకి యివ్వరాదని పైచెచ్చు కమ్యూనిస్టులపై ముఖ్యంగా అతివాద కమ్యూనిస్టులపైన కేంద్ర ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని వారు చైనా సందమాంగ దళపతి శ్రీ పద్మనాభన్ అరోపించారు

ఎన్నికలలో పోటీ కమ్యూనిస్టుపార్టీ నెగిలంత మాత్రాన చైనాలోని డిటెన్యూలను విడుదలచేయవలసిన అగత్యంలేదని కూడా ఆయన అన్నారు.

కేరళలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ప్రజాస్వామిక పక్షాలకు ఒసగలని ఆయన డిమాండ్ చేశారు.

ఆకాశంలోకి పెద్ద బెలూన్

హైద్రాబాద్‌లో ప్రయోగం

హైద్రాబాద్ మార్చి 7

ఆకాశంలో సూర్యరశ్మి కాస్మిక్ రేడియేషన్‌నుగురించి తీవ్రంగా పరిశోధించే నిమిత్తం నేడిక్కడ భారతీయ విదేశీ శాస్త్ర పెత్తల బృందం పెద్దబెలూన్‌ను ఆకాశంలోకి వదిలారు

అది 1 10 000 అడుగుల ఎత్తువరకు వెళ్ళిందనీ తరువాత 1 02 000 అడుగులకు దిగిందనీ ఈ ప్రయోగ కృషిలో పాలొన్న అమెరికన్ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ హార్టక్రాఫ్ట్ పత్రికా విలేకరులకు తెలిపాడు.

తరువాత ఆ బెలూన్‌ను ఆకాశంలోనే పేల్చారు అందులోని శాస్త్ర పరికరాలు హైద్రాబాదుకు 6 డ్డి మైళ్ళ దూరంలో పేలై పడ్డాయి

హైద్రాబాదు కేంద్రం నుంచి అనేక బెలూన్లు ఆకాశంలోకి పంపబడతాయని వాటిలో కొన్ని 28 మైళ్ళ ఎత్తువరకూ ఎగురుతాయని తత్రయోగాలు జరపడానికి ఇక్కడకు వచ్చిన శాస్త్రవేత్తలు పేర్కొన్నారు

సింహళ ఎన్నికలలో తీవ్రమైన పోటీ

తప్పదని రాజకీయ పరిశీలకుల భావన

కొలంబో మార్చి 7

మరొక పక్షం రోజులలో మార్చి 22 న సింహళంలో జరుగనున్న ఎన్నికలలో పోటీ మహా తీవ్రంగా వుంటుందని నిష్పాక్షిక రాజకీయ పరిశీలకులు అందనా వేస్తున్నారు

సింహళంలో మితవాద రాజకీయ శక్తుల కూటమికి నాయకత్వం వహిస్తున్న శ్రీ దడీనేనా నాయకే నేడిక్కడ విలేకరులతో ముచ్చటిస్తూ తన పక్షమే ఎన్నికలలో నెగుతుందని అందులో అవగింజలో అరవైపాళ్ళు వంతు సందేహంకూడా లేదని వక్కాణించారు

లంకసమ సమాజ పార్టీ నాయకుడు పెరేరా పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ ప్రధాని శ్రీమతి బండారునాయకే నాయకత్వాన శ్రీ లంక ఫ్రీడమ్ పార్టీ లంకసమ సమాజ పార్టీ కమ్యూనిస్టు పార్టీల మూడు కలిసి ఈఎన్నికలలో పోరాడుతున్నవనీ ఈ మూడు పార్టీల ఐక్యసంఘటనకు విజయం తథ్యమని శ్రీమతి బండారునాయకే తిరిగి ప్రధాన మంత్రి కాగలరని పేర్కొన్నారు

ఇజ్రాయిల్ ప. జర్మనీ దౌత్య సంబంధాలు

బాన్ మార్చి 7

ఇజ్రాయిల్‌తో దౌత్యసంబంధాలు నెలకొల్పుకొనడానికి పశ్చిమ జర్మనీ నిర్ణయించింది ఈ విషయాన్ని నేడు అధికారికంగా ప్రకటించారు

బన్యూరిన్ రిపబ్లికతో తన దౌత్య సంబంధాలను పెంచు జర్మనీ కొనసాగిస్తూనే వుంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

బెంగుళూరు మార్చి 7

కేంద్ర ఎక్సైజు పన్ను దినాలు 92 వేల రూపాయల విలువచేసే 66 తులాల దొంగ బంగారాన్ని గుంతకల్ దెగుళూరు పాసింజర్ రైలులో దిగిన యిద్దరు ప్రయాణికులతద్దనట్టుకొన్నారు

నిన్న సాయంత్రం వీరు గుంతకల్‌నుంది యిక్కడకు వచ్చారు విదేశీమ్మదలున్న యీ దొంగబంగారాన్ని తీసుకవస్తున్న యీయిద్దరిని నిర్బంధంలో వుంచారు.

కర్నూల్ దగ్గర పడవప్రమాదం

మృతులసంఖ్య ఇరవై అని అధికారుల లెక్క

కర్నూల్ మార్చి 7

ఇక్కడకు 18 మైళ్ళ దూరంలో తుంగభద్ర నదిపై నుంకేశులవద్ద శుక్రవారంనాడు వంటలించిన పడవ ప్రమాదంలో 20 మంది చనిపోయారని ఇంతవరకు 13 శవాలు మాత్రమే దొరికినవని నేడిక్కడ అధికార వర్గాలవారు తెలుపుతున్నారు

ఆ పడవను నిర్లక్ష్యంగా నడిపిన నలిక వర్కర్లకాలు ఉద్యోగిపై పోలీసులు కేసు పెట్టారు ఆ ఉద్యోగి వయస్సు 24 సంవత్సరాలు అధికారుల అనుమతి పొందకుండా ఆ ఉద్యోగి ఆ పడవను నడిపినట్టు తెలుస్తున్నది

కర్నూలు జిల్లాలో పోలీసు కాల్పులు

ఒక వ్యక్తిగాయపడినట్లు వార్త

కర్నూలు, మార్చి 7

కర్నూలుజిల్లా, దేవనబండ గ్రామంలో గత గురువారంనాడు పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ఒక వ్యక్తి గాయపడ్డాడని నిన్న యిక్కడికి వర్తమానం అందింది

పందాయతీ సమితి సర్పంచుమధ్య పొగుతున్న కొట్లాట సందర్భంలో జోక్యం కల్పించుకొన్నసబ్ ఇన్‌స్పెక్టరుపై ఒకవ్యక్తి చేయిచేసుకొన్న ఫలితంగా సబ్ ఇన్‌స్పెక్టరు రక్షణ కోసమై ప్రక్కనఉన్న పోలీస్ కానిస్టేబిల్ కాల్పులు పాగించినట్లు వర్తమానం తెలుపుతున్నది.

పందాయతీసమితిలోని వ్యతిరేక ముఠాల కొట్లాటలో గాయపడిన ఒకవ్యక్తి తర్వాత అస్పత్రిలో మరణించినట్లు ఈ రిపోర్టు తెలుపుతున్నది

ఈ సంఘటనపై దర్యాప్తు పొగుతున్నదని కూడా తెలుస్తున్నది.

కాశ్మీర్ ప్రజల అభీష్టాన్ని మర్చిపోయారట!

కైరోలో అబ్దుల్లాపత్రికాగోష్ఠి

కైరో మార్చి 6

భారత పాకిస్తాన్ దేశాల మధ్య వివాదంలో కాశ్మీర్ ప్రజలు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని మర్చిపోవటం జరిగిందని కాశ్మీర్ మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లా నేడిక్కడొక పత్రికా గోష్ఠిలో అన్నారు.

గత పదిరోజులుగా ఈజిప్టులో పర్యటిస్తున్న అబ్దుల్లా నేడు అధ్యక్షుడు నాజర్‌ను కలుసుకొని 2 గంటలసేపు మాట్లాడారు

వ్యవస్థీకరిస్తయినైన కాశ్మీర్ ప్రజలు జరుపుతున్న పోరాటాన్ని గురించి నాజర్‌కు ఎవరికి దానని అబ్దుల్లా అన్నారు.

పత్రికా గోష్ఠిలో అబ్దుల్లా ఇంకా యిలా అన్నారు:

రెండు పెద్దదేశాల మధ్య ఇరుకునపడి కాశ్మీర్‌నలిగిపోతోంది. కాశ్మీర్‌ప్రజల్‌వంగిన

ఎవరికీ పట్టదంలేదు

"మా భవిష్యత్ మా స్వహస్తాలలోనే పుండాలని మేం వాంఛిస్తున్నాం

"తమ భవిష్యత్‌ను తాము నిర్ణయించుకునే హక్కు కాశ్మీర్ ప్రజలకిచ్చి కాశ్మీర్ సమస్యను పరిష్కరించినట్లయితే అది ఆసియా-ఆఫ్రికా సంయోగాన ఉద్యమానికి ప్రపంచశాంతికి ఎంతో దోహదం చేయగలదు

అల్జీరియాలో జరిగే ఆసియా - ఆఫ్రికా దేశాల శిఖరాగ్ర సభ ముందుకు కాశ్మీర్ సమస్యను తీసుకు వెళ్ళే ఆలోచన మీ కున్నదా? అని అడిగిన ప్రశ్నకు, సమాధానం చెబుతూ ఆ మహాసభకు కాశ్మీర్‌సు హాజరు కానివ్వక పోయినా ఈ విషయాన్ని కొన్ని దేశాలు ప్రస్తావనకు తీసుకు వస్తాయని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రుణాల సేకరణ

(1 వ పేజీ తరువాయి)

సంపాదించి పెట్టాలని మీరెందుకు అనుకోవాలి? దానికి బదులుగా వ్యాంకులను జాతీయం చేసి దేశాభివృద్ధికి ఆ వనరులను ఎందుకు ఉపయోగించకూడదు?

మంత్రి: ప్రస్తుత విషయంలో వ్యాంకులను జాతీయ చేయటమనే సమస్య ఉదయించదు

శ్రీ జి వి వెంకన్న: పరిస్థితిని మెరుగు పర్చగలమని చెప్పటం మంత్రి గారికి సులువుగా కన్పడినట్లుంది. ఒక్కసారిగా గ్రామాలకువెళ్ళిచూస్తే అధికారులు తమకోటాలను పూర్తిచేసుకునేందుకు ఎంతటి దౌర్జన్యాలకు తలపడుతున్నారో తెలుస్తుంది ఈ విధాన వల్ల లక్షిత కారులు కోటీశ్వరులవుతున్నారు

శ్రీ తెప్పేటి కమీవనను వమూలచేసి వానిని వ్యాంకుల ద్వారా సర్దటం వలన తమ పరిస్థితులు అధికారులు భావి

1970 నాటికి చైనా హైడ్రోజన్ బాంబు తయారుచేస్తుందట!

పశ్చిమ రాజ్యాల కథనం

లండన్ మార్చి 7

1970 సంవత్సరానికి చైనా హైడ్రోజన్ బాంబును తయారు చేయగలదని 1975నాటికి హైడ్రోజన్ బాంబులను మరూర గమ్యానికి రాకెట్ల ద్వారా సంధించగలదని పశ్చిమదేశాల పైని కాదికారులు భావిస్తున్నారు.

మధ్యనియాలో పడ్డ కొంది రోజుల్లో చైనా రెండవ అణ్వస్త్ర పరీక్ష జరుపుతుందని వీరికథనం

మంగోలియా పక్కను సరిహద్దులోని కిన్యు శాస్త్రంలో ఆశే వద్ద చైనావారి యురేనియం ఉత్పత్తి కేంద్రం వుందని "అబ్జర్వర్ వత్రిక ప్రతినిధి వ్రాశారు ఈ కేంద్రానికి అవసరమైన విద్యుత్తు హోయా గోహో నదిపైగల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంనుండి లభ్యమవుతున్నది

ధువరన్ వద్ద విద్యుచ్ఛక్తి కేంద్రం

ప్రధానిశాస్త్రిప్రారంభోత్సవం

బరోడా మార్చి 7

కాంబే బిలిజాయువు విధుల గల ప్రాంతానికి 15మైళ్ళ దూరంలోగల ధువరన్ వద్ద నిర్మించిన థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రానికి ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు ప్రారంభోత్సవం చేశారు.

దీని నిర్మాణానికి 25 కోట్ల రూపాయలు వ్యయమయింది ఇది ఉత్పత్తి ప్రారంభిం చటంతో రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సమస్యలు తెట్టింపు కాగలదు

ఈ థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం భారత దేశంలోని పెద్ద థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాలలో ఒకటి

2350 మంది నిల్వదారులపై కేసులు

న్యూఢిల్లీ మార్చి 7

అత్యవసర పరుకుల చట్టం (సవరణ) క్రింద ఇంతవరకు 2350 మంది దొంగ నిల్వదారులను స్వలాభపరులను ప్రాసిక్యూషన్ చేశారు ఇంతవరకు ఇటువంటి కేసులు 2 120 నమోదు చేయబడ్డాయి.

Account Test – for Executive Officers, Subordinate Officers Part I II P W D Zilla parishad Tests Headmasters and Deputy Inspectors Tests Postal Tution offered Prospectus free Apply Account Test Institute, Madras-8

డాక్టర్ గా ఉండండి

పోస్టల్ ట్యూషన్‌ద్వారా ఇంటి దగ్గర కూర్చుని హోమియోపతిలో ఉన్నతమైన మూడు డిగ్రీలనుపొందండి. ప్రభుత్వం గుర్తించిన సంస్థనుంచి M D H M So (Homoeo) Gold Medallist డిగ్రీలనుపొంది డబ్బును పేరు ప్రఖ్యాతులను పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి

Indian Homoeopathic College (VAV) P B 89 Jullundur City

రేడియో గెలుపొందండి

ప్రవేశరుసుములేదు వయఃపరిమితిలేదు

"కంటి, మరియు చర్మవ్యాధులకు లైకాపెన్ మంచి ఔషధము" అనే దానిపై 10 మాటలకు మించకుండ ఒకస్లోగన్ వ్రాసిపంపండి గెలుపొందినవారికి 'BZCA 37 U' మోడల్ ఎలిప్స్ రేడియో బహుమతిగా యివ్వబడును ఒకేవ్యక్తికల జడ్జి గెలుపొందినవారిని ఎన్నికచేయును వారిదే తుది నిర్ణయం ఈవిషయమై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

ముగింపు తేదీ 12, మార్చి 1965

ఇంగ్లీషులో స్లోగన్ వ్రాసి ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును

లైకా లాబ్స్, వైర్ పార్లే ఈస్ట్, బొంబాయి - 57



పాక్-చైనా సంయుక్త ప్రకటనలో సరిహద్దు సమస్య ప్రస్తావన

పెకింగ్ మార్చి 7

చైనా-భారత సరిహద్దు వివాదం శాంతియుత సంప్రతింపులద్వారా పరిష్కారం కాగలదని చైనా-పాకిస్తాన్ దేశాలు నేడు ఆశాభావాన్ని వ్యక్తం చేశాయి

భారత పాకిస్తాన్ ధేశాలు కాశ్మీర్ ప్రజలకు యిచ్చిన వాగ్దానాల కనుగుణంగా కాశ్మీర్ ప్రజాభిప్రాయసేకరం కాశ్మీర్ సమస్య పరిష్కారం కావాలని పాక్-చైనాలు కోరుతున్నాయని సనైనా వార్తాసంస్థ ప్రకటించింది

చైనా-పాకిస్తాన్‌ల మధ్య అభివృద్ధి అవుతున్న స్నేహ సంబంధాలవల్ల ఉభయ దేశాలు సంతకాలు చేసిన వాయు మార్గ సంయుక్త ప్రకటనలో సంతసం వెలిబుచ్చాయి

ఈ సంయుక్త ప్రకటనపై పెకింగ్‌లో చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్-యీ పాక్ విదేశాంగ మంత్రి భుట్టోలు సంతకాలు చేశారు

బాండుంగ్ మహానగర సూత్రాల కనుగుణంగా ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలను అభివృద్ధి చేసుకోవడానికి ఇవి సమర్థకృత విశ్వాసమైనాయని ఆ ప్రకటనలో తెలిపారు.

చైనా-పాక్ దేశాల మధ్య స్నేహ సంబంధాలబలపడి, అభివృద్ధి కావడం ఉభయ దేశాల ఇరుదేశాల ప్రజాప్రయోజనాలకూ ఆసియాలో జాతిస్వతంత్ర రక్షణకూ తోడ్పడుతుందని సంయుక్త ప్రకటన పేర్కొంటున్నది

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ చైనా నాయకుల మధ్య సంప్రదింపులు నిర్మొహమాటంగా స్నేహ పూర్వకంగానూ జరిగాయని ప్రకటన తెలుపుతోంది.

సంయుక్త ప్రకటనలో ఇంకాయిరాయవుంది: సంప్రదింపుల వలకాలు ఉభయపక్షాలకు సంతృప్తి నిచ్చాయి

చైనా పాక్ సరిహద్దులవిషయమై గతంలో ఉభయ దేశాలమధ్య జరిగిన ఒప్పందాలకు చెందిన అధికార పత్రాల మీద త్వరలో సంతకాలు జరుగుతాయి పార్శ్వమయినంత త్వరలో ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సహకార ఒప్పందంపై సంతకాలు పూర్తవుతాయి

పాకిస్తాన్‌కు సందర్శించ వలసిందిగా అయూబ్‌ఖాన్‌పై నాఅధ్యక్షుడువీసాన్ చీనుకిచ్చిన ఆహ్వానాన్ని అంగీకరించాడు. ఇరు దేశాలకు వలయినప్పుడు వీ షాన్‌పీ పాకిస్తాన్‌లో పర్యటన జరుపుతాడు.

ప్రవంత కక్షుల జిలాజాలాలో వచ్చిన మార్పులను పరిగా ప్రతిబింబించే విధంగా జాతీయ పునర్నిర్మాణం.

రెండు చైనాలను వ్యతిరేకించే వలకాలకు అయూబ్‌ఖాన్ తన వ్యతిరేకతను పునరుద్ఘాటించాడు

ప్రజా చైనాకు జాతీయ న్యాయమైన స్థానంలభించాలనిఅయూబ్‌ఖాన్ వ్యక్తంచేశారు

మిగతా ఆసియా ఆఫ్రికా దేశాలతో కలిసి రెండవ ఆసియా ఆఫ్రికా దేశాల మహాసభను జయప్రదం చేయడానికి ఇరుపక్షాలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి.

1964 వ సంవత్సరంలో జరిగిన సన్నాహక సమావేశ నిర్ణయాలను అమలుజరపట సంప్రతింపులద్వారా ఏకాభిప్రాయాన్ని సాధించడానికి ప్రయత్నించడం అనే సూత్రాలనుమహాసభను జయప్రదం చేసేందుకు అమలు జరపటం ముఖ్యమని భావించాయి.

సంపూర్ణ అణ్వాయుధ నిషేధం వాటి నిర్మూలనకు అన్ని దేశాల శీఘ్రాగ్ర మహాసభ అవసరమని ఇరువురూ అంగీకరించారు

హిందూ మహాసముద్రంలోకి అణ్వాయుధాలను తేవాలనే వత్రకాలను ఇరువురు వ్యతిరేకించారు అలా చేయటంవల్ల ఈ ప్రాంతంలోని దేశాల భద్రతకు ప్రమాదం ఏర్పడుట మేగాక ఆగ్నేయాసియాలో హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఉద్రిక్తత పెరుగుతుంది ఆసియా ఆఫ్రికా సంధి దానానికి విఘాతం కలుగుతుంది

వలస విధానం, జాతి వివక్ష విధానం నిరూపంలో వున్నా ప్రపంచ దేశాలకి జాతీయ స్వాతంత్ర్యానికి అడ్డమని ఇరుదేశాలు అంగీకరించాయి మానవజాతి ప్రయోజనాల దృష్ట్యా ఈ అబంధాలను తొలగించాలని రెండు దేశాలు భావించాయి

ఆసియా-ఆఫ్రికా దేశాలలో సామ్రాజ్యవాదానికి నాయకత్వం వహించాలనే వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలవల్ల చైనా పాకిస్తాన్‌లు పూర్తి సంతృప్తి భావాన్ని కల్గి వున్నాయి

1964 సంవత్సరంలో ముడి యినుము ఉత్పత్తి

న్యూఢిల్లీ మార్చి 7

1964 సంవత్సరంలో మన దేశంలో ఉత్పత్తి అయిన ముడి యినుము 2 054 కోట్ల టన్నులు వుంది 1963 లో 2 050 కోట్ల టన్నులు వుంది,

1964 సంవత్సరంలో గోవాలో ఉత్పత్తి అయిన ముడియినుము 0 588 కోట్లుటన్నులు

ఒరిస్సాలో 0 553కోట్లుటన్నులు బీహార్‌లో 0 353 కోట్లు మధ్యప్రదేశ్ 0.288 కోట్లు మైసూరు 0 242 టన్నులు, ఆంధ్ర మహారాష్ట్ర రాజస్థాన్‌లో కలిపి 0 052 కోట్ల ఉత్పత్తి అయ్యింది

స్వీడన్ ఖ్యాతి మృతి

స్టాక్‌హోం మార్చి 7

స్వీడన్ రాణి లూయిస్ నేడిక్కడ మరణించారు అపిడ వయస్సు 76 సంవత్సరాలు.

లూయిస్ డ్యూక్ ఆఫ్ పిడింబరోకి అత్తగారు అవుతుంది

మొన్న గురువారం లూయిస్‌కు అకస్మాత్తుగా జబ్బుకారికి అపరేషన్ చేయవలసి రావటంవల్ల హాస్పిటల్‌లో చేర్చారు

లూయిస్ చనిపోయినపుడు ఆమె కుటుంబ సభ్యులు అందరూ అడాల్ఫ్ ప్రక్కనే వున్నారు

అడాల్ఫ్‌ను తానిడ 1923 లో లండన్ నగరంలో వివాహ మాడింది.

కాశ్మీర్ విద్రోహులకు పాకిస్తాన్‌లో శిక్షణ

జమ్మూ మార్చి 6

గతవారం జమ్మూలో ఒక సినిమా థియేటర్‌లో బాంబును విసిరినట్టు పాకిస్తాన్ నుండి వచ్చిన విద్రోహులేనని కాశ్మీర్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో నిన్నసాయంత్రం హోంమంత్రి శ్రీ ఏ ధార్ అన్నారు. దాడిచేసిన తరువాత పరిశీలించగా యీ విషయం తెలిసిందని ఆయన అన్నారు

ఈసంఘటనసందర్భంలోదాదాపు60మందిని అరెస్టుచేయడం జరిగిందనీ పాకిస్తాన్ ప్రభుత్వం విద్రోహ కార్యకలాపాలకు సరిహద్దు ప్రాంతాలలో శిక్షణతరగతులు నెలకొల్పి తరఫీదుయిస్తున్నదనికూడా ఆయన తెలియచేశారు ఇలాంటి విద్రోహులకు మరణశిక్ష విధించేందుకు ప్రభుత్వం చట్టాన్ని తయారు చేయబోతున్నదని గూడా ఆయన తెలియచేశారు.

పశ్చిమాసియాలో ఆయుధాల పోటీ

నివారించాలని అమెరికా అభిలషిస్తున్నదట!

వాషింగ్టన్ మార్చి 7

ఇజ్రాయిల్ రక్షణ విషయంలో అమెరికాకు ఎంతో ఆసక్తి వుందని నేడిక్కడి పెంటాగన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ అన్నాడు

ప్రపంచంలోని ఇతర దేశాలవలె పశ్చిమాసియాలోని రాజ్యాలకు కూడా తమ పొరుగు రాజ్యాల పోటీకానికి వ్యతిరేకంగా తమను తాము రక్షించుకొనే హక్కుగలదని అన్నాడు.

ఇజ్రాయిల్ రక్షణ విషయంలో తమకు చాలా ఆసక్తి వుందని పశ్చిమాసియాలోని దేశాలు ఒకదాని పరపను మరొకటి కాంతి యుతంగా జీవించేందుకు ఒక మార్గాన్ని కనుగొనాలని చెప్పాడు.

పశ్చిమాసియాలో ఆయుధాల పోటీని నివారించటానికి అమెరికా అభిలషిస్తూ వుందని అయితే రాజకీయ ఉద్రిక్తతలన్నీ కొనసాగేంత కాలం ఇది సాధ్యంకాదని అన్నాడు.

ఒకకోటి యాభైలక్షల రూపాయలు అదనంగా రాష్ట్రప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా క్రొత్తపన్నులు విధిస్తూ రాజస్థాన్ ఆర్థిక మంత్రి శాసనసభలో క్రొత్త బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

పబ్లిక్ రంగం నుండి ప్రణాళికలకు ఆర్థిక వనరులు కల్పించాలి

ప్రధాని శాస్త్రి హితవు

బరోడా మార్చి 6

భారతదేశ ప్రణాళికాభివృద్ధికి ఆర్థిక సహాయం అధిక శాతంలనుండి గాక పబ్లిక్ రంగంనుండి కావలసివుందని శాతంలకు ఒక హద్దు వుండాలనీ ధువరన్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ ప్రధాని శాస్త్రి అన్నారు

ఈ సంవత్సరపు బడ్జెట్లో ఎక్సైజ్ డ్యూటీలనూ నిత్యవాడకం వస్తువులమీద వేసే సుంకాలనూ అదనపు పన్నును తగిలించడం లాటి ప్రతిపాదనలు జరిగాయనీ శాస్త్రి అన్నారు ఈ పన్నులు సుంకాలు తగ్గించిన దువల్ల ప్రణాళికాభివృద్ధికి ఆర్థిక సహాయం కావలసి వుందనీ అందుకు చిన్నతరహా పొదుపు పథకాలు పబ్లిక్ రంగం నుండి వచ్చే ఆర్థిక సంపద అవసరం అని శ్రీ శాస్త్రి అన్నారు

రైల్వేలు తంతి తపాలా సంస్థలు కొత్త ఆదాయ సహాయాన్ని అందిస్తున్నవనీ విద్యుచ్ఛక్తి ఉక్కు కర్మాగారాలు యితర మూలాల నుండి ఆర్థిక అవసరం వచ్చేలాగా చేయాలని కూడా శ్రీ శాస్త్రి తన ప్రసంగంలో అన్నారు

భాషా సమస్యల మీద అసహనాన్ని ద్వేషభావాన్ని రగుల్కొల్పేవాతావరణాన్ని ప్రజలు సృష్టించ కూడదని జాతీయైక్యతకు పాటుపడాలనీ మన జాతిని ముక్కచెక్కలుగా చేయడానికి ప్రయత్నించ గూడదనీ ఆయన తన ప్రసంగంలో అన్నారు.

కొందరు వక్తలు ఇంగ్లీషులో ప్రసంగించిన తరువాత ప్రసంగ సుంగ హిందీలో ప్రసంగిస్తూ ఇంగ్లీషు హిందీ భాషలు భారతదేశంలో కొనసాగుతాయని హిందీభాషలో అర్థంకానంత వరకూ యీ ఇంగ్లీషు కొనసాగుతుందని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ హిందీని అర్థంచేసుకొనే వరకూ జాగ్రత్తగా మనం మసలుకోవాలనిఅన్నారు భాషా సమస్య ముఖ్యమైన దువల్ల జాతీయతంగా యీ భాషా సమస్యను పరిష్కరించాలనీ యెటువంటి ఒత్తిడి యెవరిమీద చేయబడద లేదనీ గూడా ఆయన అన్నారు.

ప్రధానివద్దకు ఉపాధ్యాయుల రాయబారం

ఏప్రిల్‌లో జరుగగలదని ఉపాధ్యాయులసంస్థ నిర్ణయం

న్యూఢిల్లీ మార్చి 7

అఖిలభారత సెకండరీ ఉపాధ్యాయుల పెడరేషన్ బ్యాయి కార్యవర్గం ఎ ఐ యస్ టి యస్ ఉపాధ్యక్షుడు దిండేశ్వరమిశ్రా అధ్యక్షతన న్యూఢిల్లీలో సమావేశమయింది. పశ్చిమ బెంగాల్ బీహార్ ఉత్తర ప్రదేశ్ పంజాబ్ ఢిల్లీ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ రాజస్థాన్ రాష్ట్రాలలో జరిగిన ఉపాధ్యాయుల ఆందోళనా కార్యక్రమాన్ని గురించి ఈ సమావేశం సమీక్షించింది ఉపాధ్యాయుల పరిస్థితిని ఉన్నత స్థాయిలో సమీక్షించాలని ఈ సమావేశం పాపింగ్ కమిషన్ అధ్యక్షుడైన ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రిని కోరింది.

దయర్థ ప్రణాళికలో విద్యారంగానికు కొంత ధనం కేటాయింపు చేయాలని కోరుతూ ప్రధానమంత్రి శాస్త్రివద్దకు ఏప్రిల్‌లో రాయబారం వెళ్ళడానికి అందరు కార్యవర్గసభ్యులు అంగీకరించారని ఎ ఐ యస్ టి యస్ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ప్రకటన

సెకండరీ ఉపాధ్యాయులు పని నిలుపుదల వుద్యమాన్ని విరమించడానికి చేసిన నిర్ణయం తన కెంతో సంతోషం తంగావుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ఏ సి సేన్ ఏ టి ఐ సంస్థకు ఇచ్చిన పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

ఆయన యీ రాత్రి తన సంతోషాన్ని తెలియచేస్తూ యీ క్రింది ప్రకటన యిచ్చారు.

ప్రైమరీ సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులకు కరువుభత్యం ఇవ్వడానికి దాఖాలాలం క్రితం ప్రభుత్వం నిర్ణయించింది.

ఏప్రిలు 17 వ బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ ఆర్థికమంత్రి శైలకుమార్ ముఖర్జీ ఉపాధ్యాయులకు 10 రూపాయలు పెంచుతామన్న నిర్ణయాన్ని గూడా తెలియచేశారు ఈ నిర్ణయం యీ సంవత్సర ఏప్రిల్ నుండి అమలులోనికి వస్తుంది. ఉపాధ్యాయుల కోర్కెలను దయర్థ ప్రణాళికలో తప్పనిసరిగా తీర్చుతామని గూడా రాష్ట్ర విద్యామంత్రి అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రైమరీ-సెకండరీ పాఠశాలలో విద్యాబోధనను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అతుర్దాగా వుంది ఈ విషయంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మేనేజ్‌మెంటువారు ప్రభుత్వంతో సహకరిస్తారని ఆశిస్తున్నాము అన్నారు.

శ్రీ ఖుద్దూస్‌కు సన్మానం

విజయవాడ మార్చి 8

విజయవాడ మున్సిపల్ చైర్మన్ శ్రీ యస్ యం ఏ ఖుద్దూస్‌గారు ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యుడుగా నియమింపబడిన సందర్భంలో నాగిక లాంబ్రెట్టాకేట్ ఆయన గౌరవార్థం ఇచ్చిన అల్పాహారవిందు ఏర్పాటు చేసింది

కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. హనుమంతనాయుడు అధ్యక్షత వహించారు క్లబ్ కార్యదర్శి శ్రీ జి. సెంబోజీరావు అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు ఆంజనేయ శర్మ బాలచంద్రన్, యస్ కనకరావు రాయబాగార్లు ప్రసంగించిన తరువాత శ్రీ ఖుద్దూస్‌గారు సన్మానానికి కృతజ్ఞత తెలిపారు

ఆంధ్రబ్యాంకుయజమానులకు వివిధ బ్యాంకు ఉద్యోగుల సంఘాల హెచ్చరిక

కక్షసాధించే వైఖరిని అవలంబిస్తే తాము చూస్తూ ఊరుకోమని స్పష్టీకరణ

హైదరాబాద్ మార్చి 8

ఆంధ్రాబ్యాంకు మేనేజ్‌మెంటు అధికారులపై కక్షసాధించే ధోరణి విడనాడకపోతే ఆంధ్రప్రదేశ్‌లోని బ్యాంకులలో పనిచేస్తున్న ఉద్యోగులు చూస్తూ వూరుకుండబోరని ఆంధ్రప్రదేశ్‌లోగల వివిధ బ్యాంకు ఉద్యోగుల సంఘాల నాయకులు ఆంధ్రబ్యాంకు వైస్ చైర్మన్‌ను కలుసుకొని స్పష్టం చేశారు

తమ సమస్యల పరిష్కారానికి ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ అయిన తరువాతనే గత్యంతరంలేక ఈ సంవత్సరం జనవరి 30 వ తేదీ నుండి ఆంధ్రాబ్యాంకులో పనిచేస్తున్న అధికారులు సమ్మె ప్రారంభించారు అధికారులు కోరికల విషయమై అధికారుల సంఘంతో సంప్రదింపులు జరపగలమని బ్యాంకు చైర్మన్ ఫిబ్రవరి 8 న అధికారుల సంఘ అధ్యక్షులకు మద్రాసులో హామీ యిచ్చినందువల్ల ఫిబ్రవరి 8 నుండి సమ్మె ఎరమి దపడింది అధికారులు చేపడుతూన సమ్మె విరమించారని బ్యాంకు చైర్మన్ అ మధ్యనారే హైదరాబాదునుండి ప్రకటన చేశారు బ్యాంకు మేనేజ్‌మెంటు అ రచితో అగౌరవం సమ్మె విరమణవలన ఏర్పడిన ప్రశాంతతను భంగపరచింది అధికారులన మ కార్యక్రమాలను కక్షతో ఒకవోటేసు డి పేరొట వోటికి నోటీసేసింది కోర్కెల విషయమై దర్యాప్తు తాను సిద్ధంగా లేనని సంఘానికి తెలియజేసింది అధికార సంఘాన్ని గుర్తించడానికి బ్యాంకు ఉద్యోగుల సంఘానికి అధికార హోదాన్ని అనుబంధించటాన్ని గూర్చి వారి అభిప్రాయాలను వినటానికి మాత్రమేబ్యాంకు మేనేజ్‌మెంటు బిజిపడుతున్నట్లు తెలియజేశారు.

ఆంధ్రా బ్యాంకులోని ఈ పరిస్థితి రాష్ట్రంలోని బ్యాంకు ఉద్యోగులందరినీ ఆందోళన పడుతున్నది అధికార కోర్కెలను గురించి తర్కించడానికి నిరాకరించడం సంఘ కార్యకర్తల కక్షసాధించడం ఆంధ్రప్రదేశ్‌లో వివిధ బ్యాంకులలో నిచేస్తున్న ఉద్యోగులందరినీ తీవ్రంగా ఆందోళన పరుస్తున్నది

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల పెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ సుందరరావు రిజర్వుబ్యాంకు ఉద్యోగులసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె వి, భద్రయ్య హైదరాబాదు స్టేట్ బ్యాంక్ స్టాఫ్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ ఈశ్వరరావు అఖిల భారత కెనరాబ్యాంకు ఉద్యోగులసంఘ అధ్యక్షులు శ్రీ కె జె దీక్షిత్ బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ వివేకానంద పంజాబ్ నేషనల్ బ్యాంకు ఉద్యోగులసంఘ అధ్యక్షులు శ్రీ ఏ పదాశివరావు బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ (హైదరాబాద్) కార్యదర్శి శ్రీ ఏ వరేంద్రరావు ఈనెల 6 వ తేదీన హైదరాబాద్‌లో ఆంధ్రబ్యాంకు వైస్‌చైర్మన్ శ్రీ రామాచారిగారిని కలుసుకున్నారు

బ్యాంకు ఆఫీసర్లసంఘం ఆ తరంగిక వ్యవహారాలలో జోక్యం కల్గించుకోవద్దని కోరాడు తన ప్రయోజనాలను కాపాడుకొనేందుకు గాను ఆంధ్రబ్యాంకు, అలాహాబాద్ బ్యాంకు కాస్మోపాలిటన్ బ్యాంకుల సంఘం తోను అనుబంధితమైనట్లుగానే తమ ప్రయోజనాల రక్షణకోసం ఆంధ్రబ్యాంకు ఆఫీసర్లుకూడా ఆంధ్రబ్యాంకు ఉద్యోగుల సంఘంలో అనుబంధి చుకొనే స్వేచ్ఛ వారికుంది అని రాయబారవరం స్పష్టం చేసింది ఆఫీసర్ల సంఘం ఆంతరంగిక వ్యవహారాలలో బ్యాంకు మేనేజ్‌మెంటు జోక్యం పని తంగానే ఆంధ్రబ్యాంకులో అశాంతి పరిస్థితి ఏర్పడిందనికూడా చెప్పారు

ఆంధ్రాబ్యాంకు మేనేజ్‌మెంటు సరైన పరిష్కారంకోసం సమస్యలకు సిద్ధ కాక పోతే, కక్షసాధి చేయరాదని విడనాడకపోతే ఆంధ్రప్రదేశ్‌లోగల బ్యాంకు ఉద్యోగులు చూస్తూ వూరుకోరని కూడా రాయబార వర్గం స్పష్ట చేసివేసింది

అరవింద అశ్రమానికి ధనసహాయం

ప్రధానికి పార్లమెంటు సభ్యుల లేఖలు

న్యూఢిల్లీ మార్చి 7

హిందీ వ్యతిరేకాందోళన కార్యక్రమాలు పరిధంగా పుదుచ్చేరిలో అరవింద ఆశ్రమం దగ్గర జరిగిన సంఘటనల మీద విచారణ సంఘాన్నొకదాన్ని వేయాలన్న కోర్కెలను ఆలోచించవలసినదని ప్రధానమంత్రి శాస్త్రి హోంమంత్రి జి యల్. నందాకు తెలియ జేశారు

ఈ సంఘటనమీద విచారించాలని పార్లమెంటు సభ్యులు యస్ పి దబ్బీ ప్రకీష్ కుమార్ చౌదరీ ఉభయులు ప్రధాని శాస్త్రి లేఖలద్వారా తెలియచేశారు ప్రధానమంత్రి వీరిరువురికీ తాను యీవిషయాన్ని సందర్శిస్తానని అయన అలోచించగలనని తెలియచేస్తూ లేఖలను వ్రాశారు వారిలేఖలను జతచేసి పంపుతూ తగిన దర్యాప్తు తీసికోవలసిందని ఆదేశిస్తూ శ్రీ నందాకు తెలియచేశారు శ్రీ దబ్బీ ప్రకీష్ యి కొక లేఖ వ్రాస్తూ అశ్రమం వద్ద జరిగిన పెద్ద నష్టానికి ధనం సహాయం చేయాలని కోరారు.

వేతనాలబోర్డు సిఫార్సులనుఅమలు పరిస్తే

శ్రీ సంజీవయ్య అంచనాలు

గుంటూరు మార్చి 7

వేతనాలబోర్డు నిర్ణయాలను బోనస్ కమీషన్ సిఫార్సులను కనిష్ఠ వేతనాలను దట్టాన్ని అమలుజరిపితే దేశంలో 45 లక్షల కార్మికులు ప్రతి సంవత్సరం దాదాపు 18 కోట్ల రూపాయల మేరకు లాభపడతారని కేంద్ర కార్మికశాఖామంత్రి శ్రీ డి సంజీవయ్య నిన్న ఇక్కడ కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు

దేశంలో కంట్రాక్టుపనులు వద్దకి దాదాపు రద్దు చేయబడినవని ఆయన అన్నారు నాలవ పంచవర్ష కాలంలో నిర్మాణ విద్యుత్ పథకాలద్వారా 10 లక్షల కార్మికులకు తమపు సుదర్శనా ఆదుకుతాయని ఆయన అన్నారు

చైనా దురాక్రమణ నాగిందిన కాలంలో దేశ ఐక్యతను సంఘీభావాన్ని నెహ్రూ పిలుపుకు మన్నించి కాపాడిన కార్మికులను అభినందించ కుండా ఉండలేనని కార్మిక మంత్రి అన్నారు.

కచ్ ప్రాంతం భద్రత

ప్రధాని హామీ

గాంధిగామ్ (గుజరాత్). మార్చి 7

కచ్ పాకిస్తాన్ సరిహద్దునూ ఆనుకొనిగల ప్రాదేశిక సమగ్రతనూ కాపాడే విషయంలో భారత ప్రభుత్వం తన కర్తవ్యాన్ని విధిగా పాలించితీరుతుందని ప్రధాని శ్రీ శాస్త్రి నేడిక్కడ కాంగ్రెస్ దాన్ వాణిజ్య మండలాన్ని ప్రారంభిస్తూ చెప్పారు

సామ్రాజ్యవాదులైన పాకిస్తానీయులు కచ్ సరిహద్దులపై జరుపుతున్నదాడులవల్ల ఆక్రాంతపు ప్రజలు ఆందోళన చెందనవసరమేమీ లేదని ఆయన చెప్పారు

దేశంలోని పలుప్రాంతాలలో ఇటీవలజరిగిన హిందీ వ్యతిరేక ఆందోళనను ప్రస్తావించి ప్రజలంతా దేశ సమైక్యతా లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

ఈజిప్టుపట్ల ప. జర్మనీ విధానాలు

ఉల్‌బ్రిక్ట్ విమర్శ

బెర్లిన్ మార్చి 7

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ పట్ల పశ్చిమ జర్మనీ అవలంబించే విధానాలను తూర్పు జర్మనీ అధ్యక్షుడు ఉల్‌బ్రిక్ట్ నేడు నిశితంగా విమర్శించారు

నేడిక్కడ జరిగిన పెరిమన్‌గోష్ఠిలో ఉల్‌బ్రిక్ట్ మాట్లాడుతూ ఇటీవల తాను కైరోను సందర్శించిన అనుభవాన్ని గురించి ప్రస్తావించారు

కైరో పర్యటన తనకు చాలా సంతృప్తిని కలిగించిందని ఆయన అన్నారు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులయిన నాసర్ చాలా ఆప్యాయతతో తనను ఆదరించారని ఆయన అన్నారు

చైనా దురాక్రమణ నాగిందిన కాలంలో దేశ ఐక్యతను సంఘీభావాన్ని నెహ్రూ పిలుపుకు మన్నించి కాపాడిన కార్మికులను అభినందించ కుండా ఉండలేనని కార్మిక మంత్రి అన్నారు.

సామ్రాజ్య తత్వానికి వలస విధానానికి నయావలస విధానానికి వ్యతిరేకంగా సాగే పోరాట విషయంలో తమ ఉభయుల భావాలకు పూర్తి సారూప్యం గలదని తెలిపారు.

పశ్చిమజర్మనీ విధానం గురించి ప్రస్తావించి అది తూర్పులో కొనసాగించే కుట్రలను విఫలం చేయడానికి తనకు సహకరించేందని అది జాతీయ వ్యతిరేకవిధానాలను అనుసరిస్తున్నదని అన్నారు పశ్చిమజర్మనీ విధానాలు ప్రస్తుతం జర్మనీలోగాని ప్రపంచంలోగాని గల వాస్తవాలపై ఆధారపడి వున్నవి గావని అన్నారు

నాసర్‌తో తమ జరిపిన సంప్రదింపులలో తూర్పుజర్మనీకి కైరోతో దౌత్య సంబంధాలకు సంబంధించిన ప్రతినిధుల ఏర్పాటు ఎక్కడం సంప్రదించలేదని ఉల్‌బ్రిక్ట్ తెలిపారు

స్కాండినేవియన్ ఎయిర్ లైన్స్‌పై ఇరాక్‌లో నిషేధం

బాగ్దాద్ మార్చి 7

స్కాండినేవియన్ ఎయిర్‌లైన్స్ కంపెనీ వారి విమానాలు ఇకముందు ఇరాక్ విమానాశ్రయాలలో దిగరాదని విధిస్తూ ఇరాక్ ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసిందని నేడిక్కడ అధికారయుతంగా ప్రకటించారు

స్కాండినేవియన్ విమానాలు ఇరాక్ దేశగగనతలంలో వచనించరాదని కూడాఇరాక్ ప్రభుత్వం నిషేధాజ్ఞలు జారీచేసింది అదేగాక స్కాండినేవియన్ఎయిర్‌లైన్స్‌వారితోసంబంధాలు పెంచుకోవటంగాని వారికి సహాయం చేయటంగాని చట్టవిరుద్ధమని ప్రకటించింది.


కోరమాండల్
గ్రోమోర్
అమ్మోఫాస్ ఫెర్టిలైజర్ 20:20
అధికమైన మంచి పంటల కొరకు
గ్రోమోర్ అమ్మోఫాస్ నరియైన పాళ్లలో నైట్రోజన్ మరియు ఫాస్ఫారిక్ ఏ